కంచిధర్మపరం వెస్టర్ బెలుఖూర్ బిడారస్
పేటు పరలకు
పేటు పాయిన
మాస్టర్ కూంబ్ వాస్

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 272

THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రావయవము, జననేంద్రియ సంబంధమైన వ్యాధులకు వాడండి.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.



మలేసియాకు రోజు రోజుకు పెరుగుతున్న ఇండోనేసియా ముప్పును పురస్కరించుకొని. కౌలాలంపూర్‌కు వంపేనిమిత్తం, తంతి వార్తల్ద్వారా క్రిస్‌మస్ సెలవులనుంచి పిలిపించిన బ్రిటిష్ గార్డిగుమ్మటపు దళాల సైనికులు హాజరుచెపుతున్న దృశ్యం. ఆ తొందరలో యూనిఫారం దుస్తులు వేసుకోకుండా 'మఫ్టీ'లో వచ్చిన కొందరు సైనికులనుగూడా చిత్రంలో చూడవచ్చు. (యు. సి. ఐ.)

శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణకు కంట్రోల్ బోర్డు ఏర్పాటు

ముఖ్యమంత్రి అధ్యక్షత: రాష్ట్రఆర్థిక, పబ్లిక్ వర్క్స్ మంత్రులకు సభ్యత్వం: 16-న తొలిసమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 5 :

శ్రీశైలం ప్రాజెక్టు వ్యవహారాల నిర్వహణ అజ్మాయిషీకు ఒక 'కంట్రోలు బోర్డు' ఏర్పరచటానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ బోర్డుకు ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా వుంటారు. ఆర్థిక, పబ్లిక్‌వర్క్స్‌శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా వుంటారు. పబ్లిక్‌వర్క్స్‌శాఖలోని ప్రాజెక్టుల విభాగం ఉపకార్యదర్శి దీనికి ఎక్స్‌అఫీషియో కార్యదర్శిగా వుంటారు.

బోర్డులో సభ్యులుగావుండే ఇతరులు: పబ్లిక్‌వర్క్స్‌శాఖ ప్రాజెక్టుల విభాగం అదనపు కార్యదర్శి రాష్ట్రప్రభుత్వ ఆర్థిక శాఖ కార్యదర్శి, ఆర్థికశాఖలో ప్రాజెక్టుల విభాగం అదనపు కార్యదర్శి (శ్రీశైలం ప్రాజెక్టు ఆర్థిక సలహాదారు), శ్రీశైలం ప్రాజెక్టు ప్రధానఇంజనీరు. కేంద్ర ప్రభుత్వ నీటివనరులు విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి లేదా అతని ప్రతినిధి, కేంద్రప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి లేదా అతనిప్రతినిధి, కేంద్ర జలవిద్యుత్ మండలి అధ్యక్షుడు లేదా అతని ప్రతినిధి.

ఈ బోర్డు ప్రథమ సమావేశం రేపు 16 వ తేదీన ఇక్కడ ఏర్పాటు చేయబడింది.

ఈ బోర్డు సంపాలను ప్రభుత్వం, వేరే పరిశీలన అక్కర్లేకుండా అంగీకరించటం కట్టుబాటుగా వుంటుంది. బోర్డు సమావేశాలను అధ్యక్షునితో సంప్రతించి కార్యదర్శి ఏర్పాటు చేస్తారు. సాధారణంగా రెండు మాసాలకొక సమావేశం ఏర్పాటు అవుతుంది.

ఆయా సమావేశాలలో చర్చించే విషయాలనుబట్టి అవసరమైతేనూ, సాధారణంగానూ కూడా ఒకరినిగానీ, ఎక్కువమందినిగానీ సభ్యులుగా కోఆప్టు చేసుకొనే అధికారం బోర్డుకు వుంటుంది.

బోర్డుచేసే పనులు

ఈబోర్డు ప్రాజెక్టుఅంచనాలను పరిశీలించి, అవసరమైన మార్పులను సూచించవచ్చు. డిజైన్లు తయారీ, నిపుణుల సలహాలకు సంబంధించిన సకల ప్రతిపాదనలను అది పరిశీలించి, సలహాలివ్వవచ్చు. ప్రాజెక్టు ఆఫీసర్లలో ఎవరికే సాంకేతిక, ఆర్థికాధికారాలు ఇస్తే బాగుంటుందో పరిశీలించి, సలహాలు ఇవ్వవచ్చు. వివిధ రకాల పనులకు ఏయే రేట్లు ఇవ్వాలో సిఫార్సుచేయవచ్చు. ఒక కోటి రూపాయలకు మించిన అన్ని ఎస్టిమేట్లనూ, కాంట్రాక్టులనూ పరిశీలించి బోర్డు సిఫార్సులుచేయాలి.

ప్రాజెక్టు వివిధ భాగాల నిర్మాణ కార్యక్రమాన్ని అందుబాటులో వున్న పైకాన్ని, పొదుపునూ, సత్వర ఫలితాలనూ దృష్టిలో పెట్టుకొని పరిశీలించి నిర్ణయించుతుంది.

ప్రాజెక్టు పనులవల్ల నిర్వాసితులైన వారి పునరావాస కార్యక్రమాన్ని సిఫార్సు చేస్తుంది.

పని, ఖర్చుకు సంబంధించి నెలవారీగా చీఫ్ ఇంజనీరునుంచి ప్రోగ్రెస్‌రిపోర్టును స్వీకరించి, పని ఎట్లా జరుగుతున్నదీ పరిశీలించి, పని త్వరితంగా జరిగేందుకు తీసుకోవలసిన చర్యలను నిర్ణయించుతుంది.

గోధుమ సప్లయి

హైదరాబాద్, జనవరి 5 :

జంటనగరాలలో గోధుమలకు కటకట ఏర్పడినందున పంచదార బట్వాడాకు ఏర్పరచిన పచ్చ కార్డులపై ఒక్కొక్కదానికి 20 కిలోలవరకూ గోధుమలు ఇప్పించేందుకు ప్రభుత్వం నిశ్చయించింది. ఈమేరకు ఉత్తరువులు జారీఅవుతున్నాయి.

వ్యవసాయ ఆహారమంత్రి ఎ. బలరామరెడ్డి నిన్న ఉన్నతోద్యోగులతో జరిపిన సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

వస్తుదినుసుల సప్లయి పరిస్థితి గురించి కూడా చర్చించారని, కందిపప్పు, శనగలసప్లయి కొత్తపంట రావడంతో మెరుగుకాగలదని అధికారులు ఆశిస్తున్నారనీ తెలిపింది.

ఈ సందర్భంలో పంజాబు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు వెళ్ళివచ్చిన సివిల్ సప్లయిస్ డైరెక్టరు సమర్పించిన నివేదిక పరిశీలించ జడిందట. కందిపప్పు ఉత్తరప్రదేశ్‌లో దొరుకుతోందనీ, కాని ధర చాలా ఎక్కువగా వుందనీ ఆ నివేదికలో వున్నట్లు తెలిసింది.

గతుకులరోడ్డు మాహాత్మ్యం

'చచ్చినవానికి' పునర్జన్మ

పూనా, జనవరి 5 : రోడ్డు గతుకులు గతుకులుగావుంటే ప్రమాదాలు సంభవించడం సహజం, కాని పూనాలో ఇటీవల అగతుకులలో కుదుపువల్ల చచ్చినట్లు భావించబడిన ఒక మనిషికి తిరిగి ప్రాణంవచ్చింది.

వసంత్ బాపూరావ్‌వాళ్ళూడే (45)అన్న పేరుగల ఒక వ్యక్తివున్నాడు. ఆయన "కొలానరి ఫ్రాంబోసిస్" వచ్చింది. 'మరణించాడు' అ చనిపోయిన తర్వాత ఒకగంటకు అయనసోదరుడు అంత్యక్రియలు చేయడానికి "శవాన్ని" టాక్సీ మీద వేసుకు తీసుకుపోయాడు. ప్రయాణం ఒకమైలు సాగింది. రోడ్డులో గతుకులు నచ్చాయి. బండి కుదుపు వచ్చింది. "చనిపోయినవాని" తల బండి తలుపుకు గుద్దుకుంది. అంతే అతనికి తిరిగి ప్రాణం వచ్చింది. అతని చేతులు తల వైపుకు మళ్ళాయి. బంధువులు విభ్రాంతి చెందారు. వెంటనే తిరిగి నర్సింగ్‌హోమ్‌కు తీసుకుపోయారు అక్కడ వైద్యులు ఆయనకి తిరిగి వైద్యంచేశారు ప్రమాదస్థితినిదాటాడు. ఇప్పుడు కోలుకుంటున్నాడు.

వసంత బాపూరావు మధుమేహంతోను, క్షయలోను తీసుకుంటున్నాడు ఒక రోజున అయన గుండెలో నొప్పిగా వున్నదని అన్నాడు వెంటనే నర్సింగ్‌హోమ్‌కు తీసుకుపోయారు. అక్కడ చేర్చగానే మరణించాడు. మరణపత్రం గూడా తీసుకొనడం అయింది!

ఆ తర్వాత ఈ ఉదంతం నడిపింది.

తిరిగి నర్సింగ్‌హోంలో చేర్చిన రెండు రోజులకు అతను కోలుకున్నాడు పూర్తిగా తెలివి వచ్చింది. ఇప్పుడు బాగావున్నాడు. ఇది ఎట్లా జరిగిందా అని డాక్టర్లు ఆలోచన చేస్తున్నారు. (నాసెన్)

జనాభా

పరిష్కారానికి సహాయం: జాన్సన్ హామీ

వాషింగ్టన్, జనవరి 5 : ప్రపంచ జనాభా సమస్యను పరిష్కారం చెయ్యడానికి అమెరికా తన శాయశక్తులా తోడ్పడుతుందని గతరాత్రి అధ్యక్షుడు శ్రీ జాన్సన్ వాగ్దానం చేశారు.

గృహనిర్మాణ మండలి వార్షిక కార్యక్రమం

1965-66 లో 106.78 లక్షల ఖర్చు అంచనా

హైదరాబాద్, జనవరి 5 : ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి 1965-66 కు రు. 106.78 లక్షలు ఖర్చు అయ్యే కార్యక్రమమును సిద్ధంచేశారు. జీవితభీమా సంస్థ, రాష్ట్రప్రభుత్వాల నుండి లభించే అప్పులతో ఈ పథకాలను నిర్మిస్తారు.

ఈపథకము ననుసరించి రు. 60 లక్షలతో మల్లేపల్లి, సంజీవరెడ్డి నగర్, మారన్నపేట (సైదాబాద్)లలో మధ్యతరగతి ఆదాయ వర్గాలకు 202 ఇళ్లను నిర్మించదలచారు.

తక్కువఆదాయవర్గ గృహనిర్మాణ పథకము క్రింద రు 43.26 లక్షలతో మల్లేపల్లి, నయిదాబాద్‌లలో ఇళ్లను నిర్మించదలచారు. ఈ పథకములకు 80% కేంద్ర ప్రభుత్వము 20% రాష్ట్ర ప్రభుత్వము అప్పుగా ఇస్తారు.

జీవితభీమా సంస్థనుండి అప్పు చేసి రు2.92 లక్షలతో సంజీవరెడ్డి నగర్‌లో 82 తక్కువ ఖరీదు ఇళ్లను నిర్మించదలచారు.

రహదార్ల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వ పథకాలు

స్వానుభూతితో పరిశీలిస్తామని రాజ్ బహదూర్ హామీ: ఇంద్రకీలాద్రి సొరంగం పనికి ప్రారంభోత్సవం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) విజయవాడ, జనవరి 5 :

ఆంధ్రప్రదేశ్‌లో రహదార్ల అభివృద్ధికి ఎక్కువ నిధులను కేటాయించవలసిన విషయాన్ని తాము స్వానుభూతితో పరిశీలించగలమని నిన్న రాత్రి ఇక్కడ ఇంద్రకీలాద్రి రోడ్డు సొరంగం నిర్మాణమునకు ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్ర రవాణాశాఖమంత్రి శ్రీ రాజ్ బహదూర్ చెప్పారు. మన రాష్ట్రంలో మొదటి సొరంగమని ఇదే.

గోదావరి ఆనకట్టకుగల జాతీయ ప్రాధాన్యముదృష్టా ప్రస్తుత ఆనకట్టను పటిష్ఠముచేయుటకుగాని, గోదావరిబ్యారేజ్ నిర్మాణమునకుగాని కేంద్రప్రభుత్వము పూనుకోవాలని ఈ సందర్భములో జరిగిన సభకు అధ్యక్షతవహిస్తూ పబ్లిక్‌వర్క్స్‌మంత్రి శ్రీ ఎ. సి. మబ్బారెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఇంద్రకీలాద్రి సొరంగము పొడవు 400 అడుగులు, వెడల్పు 30 అడుగులు వుంటుంది. సొరంగము గుండ్రపు డెక్క ఆకారములో వుంటుంది. ఇది విజయవాడపట్టణ అభివృద్ధికి దోహదము చేయడమేగాక పెషావార్–హైదరాబాద్ రహదారిని మద్రాస్–కలకత్తా రహదారితో కలుపుతుంది. ఈ రోడ్డు నిర్మాణమునకుగాను కేంద్రము రాష్ట్ర ప్రభుత్వానికి రు 7½ లక్షలు గ్రాంటు ఇచ్చారు.

దేశాభివృద్ధిలో రహదార్ల పాత్రను వివరిస్తూ ప్రస్తుతము దేశములో 14600 మైళ్ల జాతీయ రహదార్లు వున్నాయనీ, వాటిని వ్రణాళికలో 6 వేల మైళ్ల జాతీయ రహదార్లను జంటమార్గములుగా చేయాలని ఆలోచిస్తున్నారని శ్రీ రాజ్ బహదూర్ చెప్పారు.

గ్రామీణప్రాంతాలలో రహదార్ల నిర్మాణమునకు ఒక పథకాన్ని సూచిస్తూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, గ్రామస్తులు బాధ్యతగా స్వీకరించాలని గ్రామీణులు భూమి ఇవ్వడం అవసరమైన సాధనసంపత్తిని రాష్ట్ర ప్రభుత్వము సమకూర్చుట సాంకేతిక సహాయము, శిక్షణలాంటివి కేంద్రము ఇస్తుందని ఆయన అన్నారు. విజయవాడ–బందరు రోడ్డుపై రోజుకు సగటున రెండు నాలుగు లారీలు తిరుగుతున్నట్లు తెలుస్తోందనీ దానిని జాతీయ రహదారిగా అభివృద్ధిచేసే సూచనను పరిశీలించగలమని చెప్పారు. హైదరాబాద్–విజయవాడ రోడ్డు దుస్థితికి విచారము వెల్లడిస్తూ దీన్ని సగటునకు అధికముగా అంటే చలరపు మైళ్లకు రు 3300 లు వంతున ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల నిర్వహణకు కేటాయించినా రాష్ట్రంలోని రోడ్లను ఇంజనీర్లు సరిగా నిర్వహించలేక పోవడానికి కారణము అవగాహన లేకపోవడమేనని లోపాలను కనుక్కోవాలని అన్నారు.

పబ్లిక్‌వర్క్స్ శాఖమంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని రవాణా సమస్యల పట్ల శ్రీ రాజ్ బహదూర్ స్వానుభూతిని కనబరుస్తున్నారని, ఆయన తోడ్పాటులో నాగార్జునసాగరానికి గోదావరిపైన రైల్వేరోడ్డు వంతెన నిర్మాణము జరుగగలదని ఆశిస్తున్నామని అన్నారు. కేంద్రానికి రాష్ట్రం అమ్ముతున్న ప్రతి బియ్యం బస్తాకు అదనముగా మరో రు 2 వసూలుచేయడానికి అనుమతిస్తే రాష్ట్రప్రభుత్వమే రైలురోడ్డు వంతెనను, బరాజ్‌ను నిర్మాణముచేయగలదని చెప్పారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్ యం. ఎ. ఖుద్దూస్ శ్రీ రాజ్ బహదూర్‌కు పౌరసన్మానముచేశారు. రహదార్ల చీఫ్ ఇంజనీరు శ్రీ వి. కృష్ణారెడ్డి నివేదికలో తమ శాఖ క్రింద 13400 మైళ్ళ రోడ్లు వున్నాయనీ వానిలో 1425 మైళ్ళు జాతీయ రహదారి అని చెప్పారు. వాటి నిర్వహణకు సాలీనా రు 80 లక్షలు అవుతుందనీ, అయితే రు 50 లక్షలు మాత్రమే ఇస్తున్నారనీ అన్నారు.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి డాక్టర్ కె. యల్. రావు మాట్లాడుతూ రోడ్ల సౌకర్యము వున్నట్లయితే ఆంధ్రప్రదేశ్ 10 లక్షల టన్నులవరకు ఆహారధాన్యాలను దిగుమతి చేయగలదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల శ్రీ రాజ్ బహదూర్ చూపుతున్న అభిమానమును ప్రశంసిస్తూ ఈ రోడ్డు నిర్మాణమునకు కేంద్రము చురుకైన సహాయము చేయగలదని భావిస్తున్నామన్నారు.

శ్రీ రాజ్ బహదూర్ సభనంగాన్ని డా. టి. వి. ఎస్. చలపతిరావు తెలుగులోకి తర్జుమా చేశారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ యం. అబ్దుల్ అలీ వందనసమర్పణచేశారు.

వాషింగ్టన్‌లో బ్రిటిష్ రాయబారి

పాట్రిక్ డీన్ నియామకం: గోర్‌బూత్‌కు కొత్తపదవి

లండన్, జనవరి 5 : వాషింగ్టన్‌లో బ్రిటిష్ రాయబారిగా సర్ పాట్రిక్ డీన్ నియమితులైనారు.

ప్రస్తుతం భారత్‌లో బ్రిటిష్ హైకమిషనర్‌గావున్న సర్ పాల్‌గార్ బూత్‌ను బ్రిటిష్ ప్రభుత్వం బ్రిటిష్ విదేశాంగకార్యాలయంలో శాశ్వత ఉపకార్యదర్శిగా నియమించింది.

బ్రిటిష్ దౌత్య సిబ్బంది అధినేతగా సర్ పాల్ గార్నర్ నియమితులైనారు.

రష్యా కొత్తనాయకులకు అమెరికా ఆహ్వానం

వాషింగ్టన్, జనవరి 5 : అమెరికాను సందర్శించవలసిందిగా సోవియట్ నూతన నాయకులకు అధికారికంగా ఆహ్వానాన్ని అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నిన్నరాత్రి పంపారు.

సోవియట్ నూతన నాయకులు అమెరికాకు రాగలరని తాను ఆశిస్తున్నట్లుగా నిన్నరాత్రి అమెరికా పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ అధ్యక్షుడు జాన్సన్ అన్నారు.

"అమెరికాల సందర్శించడంద్వారా ఈదేశాన్ని సోవియట్ నాయకులు స్వయంగా అవగాహనచేసుకోగలరని" ఆశిస్తున్నామ అనిఆయన అన్నారు.

అమెరికా అంతటికీ చెలివిజన్ ద్వారా ప్రసారమైన ఈ ప్రసంగంలో, సోవియట్ యూనియన్‌తో శాంతియుత అవగాహన సేసి అమెరికా రక్షిస్తున్నదనీ, దానిద్వారా స్వేచ్ఛకు ముప్పుతగ్గి పోగలదనీ ఆయన అన్నారు.

"శాంతియుతంగా మనం నజీవనం సాగించవలసి ఉంటే ఇతోధికంగా పరస్పర అవగాహన చేసుకోవడం అత్యవసరం."

"సోవియట్ నాయకుల అభిప్రాయాలకు మన టెలివిజన్‌ద్వారా వినే అవకాశాన్ని అమెరికా ప్రజలు హర్షించగలరనే నాదృఢ విశ్వాసం. అలాగే సోవియట్ ప్రజలు మన నాయకుల అభిప్రాయాలు వినగలగాలని నా కాంక్ష" అని జాన్సన్ అన్నారు.

రామన్న వెంటలో తాను యూరప్ పర్యటన జరపమన్నట్లు సూచన ప్రాయంగా ఆయన వెల్లడించారు.

యూరప్‌రాజ్యాల నాయకులతో తానిటీవల జరిపిన చర్చలను ప్రస్తావిస్తూ "ఈ సంవత్సరంలోనే యూరప్‌లోని మనమిత్రులలో కొందరిని ప్రతిలాభపరంగా కలుసుకోగలనని ఆశిస్తున్నాను" అని ఆయనఅన్నారు.

విదేశీ వ్యవహారాలను సమీక్షిస్తూ తూర్పు యూరప్‌లో ఆసంతృప్తిచెందిన దేశాలు "తమ వ్యక్తిత్వాన్ని విడిచిపెట్టకోవే యత్నాలకు నెమ్మదిగా ప్రారంభిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్‌తోను, తూర్పు యూరప్ రాజ్యాలతోను వాణిజ్యాభివృద్ధికి గల అవకాశాలను అమెరికా అన్వేషిస్తున్నదని ఆయన అన్నారు.

అయితే ఆసియాలో "కమ్యూనిజంమరింత భయానకమైన రూపందాల్చింది" అని ఆయన పేర్కొన్నారు.

దక్షిణ వియత్నామ్‌లో కమ్యూనిస్టు వియట్‌కాంగ్ బలాలకు వ్యతిరేకంగా పోరాటం విషయం పేర్కొంటూ అమెరికా భద్రత "ఆసియాలో శాంతితో ముడిపడిఉన్నది" అని ఆయన అన్నారు.

"దూరప్రాచ్యంలో దురాక్రమణకు వ్యతిరేకంగా ఒకేతరం కాలంలో రెండుపర్యాయాలు మనం పోరాడవలసి వచ్చింది. దురాక్రమణను నిర్లక్ష్యంగా చూడడం అంటే విస్తృతయుద్ధ ప్రమాదం పెరగనివ్వడమే" అని ఆయన అన్నారు.

"ఆగ్నేయ ఆసియాలో శాంతే మన ధ్యేయం. దురాక్రమణదారులు తమ పొరుగు దేశాల శాంతికి భంగం కలిగించడం మానుకొన్నప్పుడే అది సాధ్యపడుతుంది.

"స్వేచ్ఛ మనుగడకు ముప్పువాటిల్లింది. అలాంటి సందర్భాలలో మనమెప్పుడూ వెనుకంజవేయబోము.

లాటిన్ అమెరికాదేశాలను లాను ఈ సంవత్సరంలో సందర్శించగలనని, యూరప్ అమెరికాతో బిక్కంగా బలవత్తరంగా రూపొందాలన్న ఆశయంతో ఉత్తర అట్లాంటిక్ కూటమిలో కృషిచేస్తున్నామని ఆయన వివరించారు.

కరాచీలో కొట్లాటలు: 5 గురి పైగా మృతి

కరాచీ, జనవరి 5 :

నిన్న కరాచీలో జరిగిన దౌర్జన్యాల ఫలితంగా అయిదుగురికి తక్కువకాకుండా మరణించారని, మరో ఎన్నైదుగురు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

మరణించిన వారిలో ఇద్దరు తుపాకీగుళ్ళు తగిలి మరణించారు.

సమైక్య ప్రతిపక్షంవారి స్థావరాలైన కరాచీ పరిసర ప్రాంతాలు మూడుచోట్ల రాజకీయ పక్షాలవారు పడేపడే సంఘర్షణలకు దిగిన ఫలితంగా అధికారులు ఆ ప్రాంతాలలో 15గంటల కర్ఫ్యూను విధించారు.

ఈ దౌర్జన్యాలు లియాకతాబాద్, నజీమాబాద్‌లనుండి ఆ నమీపంలోని లాస్‌బెలాకు వ్యాపించినట్టు తెలుస్తున్నది. దుండగీండ్రు బస్సులనుండి ప్రయాణికులను బలవంతాన దింపి వారికి బేహాబద్ధి చేస్తున్నారు.

ఒక సంఘటనలో ఒకబస్సుకు నిప్పు అంటించబడింది. ఏడు మోటారుకార్లను పూర్తిగా నాశనంచేశారు.

లియాకతాబాద్‌లో మూడు భారీ దుకాణాలను దోపిడీచేశారు. శరణార్థుల గుడిసెలకు నిప్పుపెట్టారు. ఆ గుడిసెల్లో ఉన్నవారు ఏ మయ్యారో వెంటనే తెలియలేదు కాని కొంతమంది మరణించి ఉంటారని భావిస్తున్నారు.



వేలం నోటీసు

శ్రీ మునుమూరి శ్రీ రామసుబ్బారావు గారు, ఇందుర్తి, లోగడ 21-11-61 తేదీన బంగారు వస్తువుల హామీపైని తీసుకున్న అప్పును తీర్చనందువలన లేక సర్వాయుసులు హోటీసులద్వారా కోరబడిపుండీన్నీ, దీర్ఘకాలమందున్న సదరు వస్తువులు మానవలసినదిగా ఆఫీసులో ది 28-1-65 తేదీ గురువారంరోజున ఏగంటలు గం. 3-00 లగాయితు బహిరంగముగా వేలము చేయబడును. వేలం పరతులు వేలంకాలమందుగాని, వేలంకు ముందుగాని మానవని తెలుసుకొనవచ్చును.

—హామీ ఎన్నునల వివరం—

వస్తువు పేరు: [illegible] కొనువంద్రహారం.
సుమారు తూకం: 40 గ్రా.
తారీఖు: 21-11-61.
సుమారు ఖరీదు: రు. 100.00
వెం: 16/12-6[illegible]
31-12-64 [illegible]

[illegible] సత్యనారాయణ
ఎంటర్
బ్యాంకు లిమిటెడ్, అమలాపురం.
తే 10-10-64.

దక్షిణ రైల్వే - నోటీసు

ఈ క్రింది స్టేషనులయందు మూడు సంవత్సరముల కాలమువరకు దిగుమతి తెలిపిన వివరముల ప్రకారము స్టాల్ పిట్స్ స్టాల్సు నదుపుటకుగాను అనుభవముగల పేరుపొందిన హోటలు యజమానులను మీరు, కేటరింగు పరములనుండియు దరఖాస్తులు డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్), దక్షిణ రైల్వే, విజయవాడ వారి కార్యాలయమునకు 16-1-1965 తేదీనగాను, అంతకుముందుగాగాని చేరునట్లు కోరబడుచున్నవి.

స్టేషను		స్టాలుయొక్క స్వభావము	లైసెన్సు ఫీజు	సెక్యూరిటీ డిపాజిటు
			రు.	రు.
అమ్మనబోలు	...	ప్లాట్‌ఫారం స్టాలు	300/-	30/-
అన్నవరము	...	-డిటో-	300/-	30/-
అనకాపల్లి	...	-డిటో-	500/-	95/-
బాపట్ల	...	-డిటో-	2,000/-	280/-
బిట్రగుంట	...	-డిటో-	500/-	50/-
బీబీనగర్	...	-డిటో-	2,500/-	400/-
కాజీపేట జంక్షన్	...	-డిటో-	325/-	85/-
కాజీపేట టౌన్	...	-డిటో-	1,000/-	190/-
విడుదలూరు	...	-డిటో-	500/-	50/-
మాజేల్లా	...	-డిటో-	100/-	10/-
నరసన్నపేట రోడ్	...	-డిటో-	300/-	30/-
తుని	...	ఫ్రూట్ స్టాల్	1,000/-	125/-

సెక్యూరిటీ మొత్తముపై వడ్డీ యివ్వబడదు. ఒక్కొక్క కాంట్రాక్టుకు వేర్వేరు దరఖాస్తులు దాఖలు చేయవలెను.

విజయము పొందని దరఖాస్తుదారునికి ఎట్టి వివరము తెలియజేయబడదు.

ఇతర వివరములు ఆ యా స్టేషన్‌మాస్టర్లవద్దనుండి పొందవచ్చును.

విజయవాడ 31-12-64 } డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్)

మైసూరు ప్రభుత్వ అటవీశాఖ

సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు.

తేది 22 డిసెంబరు 1964.

నోటిఫికేషన్

ఇందువలన యావన్మందికి తెలియజేయునది యేమనగా, హున్సూరు ప్రభుత్వ కలప డిపోలో యీ క్రింద వివరించిన రకములు, పరిమాణముల కలపను, బహిరంగ వేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, వారిచేగాని, లేక వారి అధికారము పొందిన యితర అధికారిచేగాని, విక్రయింపబడును.

డిపో వుండే స్థలము	అమ్మకము తేదీ మరియు కాలము	అమ్మకమునకు లభించగల పరిమాణము
కూర్గ్ టింబరు డిపో, హున్సూరు.	1965 జనవరి 27, 28 తేదీలు బుధవారము, గురువారములు	[1] బిటి Rd 15,000 cft లేక 825 cm [2] టేక్ Rd 35,000 cft లేక 990 cm [3] హోన్నె Rd 20000 cft లేక 570 cm
-డిటో-	1965 జనవరి 29 వ తేది శుక్రవారము	[1] మద్ది Rd 30000 cft లేక 850 cm [2] టేకు దూలములు 3000 వెంబర్లు వివిధ పరిమాణములలో. [3] పైజన్ 5,000 cft లేక 140 cm
-డిటో-	1965 జనవరి 30 వతేది శనివారం	[1] ఆడవికొయ్య 10,000 cft లేక 285 cm [2] నంది Rd 20,000 cft లేక 760 cm

అమ్మకము ప్రతిదినము ఉదయం 10 గంటలకు ప్రారంభమగును.

గమనిక: బిటి షిప్‌మెంటు రకం 27 జనవరి 1965 ఉ ॥10గంటలకు విక్రయింపబడును, పై తెలిపిన తేదీలలో వేలము అమ్మకం పూర్తికానియెడల తరువాతిగల తేదీలలో అదేకాలమునకు అమ్మక తీర్పు జరుగును.

1. పై పరిమాణములు యించుమించుగా వుండును.

2. అమ్మకము షరతులు, నిబంధనలు యథాప్రకారమే వుండును. పూర్తి వివరములు గల నోటిఫికేషన్ కాపీ కావలసినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరువారికి దరఖాస్తుచేసి, ఆఫీసు దినములలో, ఆఫీసు వేళలలో పొందవచ్చును.

3. డిపార్టుమెంటు మరల వేలములో పాల్గొనుటకు అనుమతింపబడరు.

4. డిపార్టుమెంటుయొక్క కలప మరల విక్రయింపబడును.

5. మొదటి డిపో వేలములో పాల్గొనేవారు, తాము నివసిస్తున్న లేక తమకు ఆస్తిగల ప్రాంతములపై అధికారములు తహశీల్‌దారు, గ్రామపంచాయితీ చేర్మెన్, తాలూకా బోర్డు ప్రెసిడెంట్, మునిసిపల్ చేర్మెన్‌ద్వారా పొందిన అయిడెంటిఫికేషన్ సర్టిఫికేట్‌ను వేలము జరుపు అధికారికి లేక వారి అనుమతి పొందిన అధికారిముందు దాఖలుపర్చి, వేలములో పాల్గొనవలెను.

6. వేలము అమ్మకము జరుపు ఆఫీసరుచేత వేలంపాట ఆమోదింపబడగానే పాట మొత్తములో [1/3] వాలంటియరుతను డిపాజిట్టులో నగదు చెల్లించవలెను. మిగిలిన [2/3] మూడునెలల వంతును, వేలము ముగిసిన 4 క్యాలెండరు నెలలు లేక సామగ్రి తీసికొని పోవుటకు యేదియందుగా వుంటే దాగిలోపల మైసూరు అధికారప్రాంతములోగల ప్రభుత్వ బజానాదారుగా నిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూరునందుగాని చెల్లింపు పొందిన రసీదు చలానాను డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సి.టి.డి హున్సూరు వారికి చేరునట్లు పంపవలెను.

7. ఇతరుల తరపున వేలములో పాల్గొను ఏజెంట్లు అమ్మక నిర్వహణాధికారి వద్ద లీగల్ పవర్ ఆఫ్ అటర్నీని దాఖలు చేయవలయును.

8. కొనుగోలుదారుడు వెలను చెల్లించి సదరు రసీదును పంపిన తరువాత ఆ చలానాను ప్రొబేషనర్యాలతో సరిచూచునంతవరకు టింబరు తీసుకొనుటకు అనుచేయబడును. కానిబాంక్ డ్రాఫ్టులు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, సౌత్‌కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, కూర్గు టింబర్ డిపో, హున్సూరువారికి చెందునట్లు తీసి పంపినచో వెలు వెంటనే విడుదల చేయబడును.

(సం) డి. జి. వెస్లీ,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్.

క్రీడారంగం:

బి. దేవరాజులుకు కడప ఛాంపియన్‌షిప్

జె వెంకటరమణకు జూనియర్ బిరుదు: జిల్లా క్రీడామండలి వార్షిక పోటీలు

కడప, జనవరి 5: డిశంబర్ 26 నుంచి జనవరి 1 వరకు, కడపజిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ మైదానంవద్ద జరిగిన నాల్గవ క్రీడా పోటీలలో బి. దేవరాజులు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సాధించారు.

జూనియర్ ఛాంపియన్‌షిప్‌ను జె వెంకటరామన్ కైవసం చేసుకోగా స్త్రీల బిరుదును మారిటి పరస సుబ్బమ్మకు దక్కింది.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. మునిస్వామి ప్రారంభోత్సవం జరిపిన యీ ఆటలు, క్రీడల వివరాలు:

పోటీ: కడప అథ్లెటిక్ అసోసియేషన్, ఫుట్‌బాల్: కడప అథ్లెటిక్ అసోసియేషన్, టెన్నికాయిట్ ఆర్. కె. హెచ్. సెంట్రల్ పాఠశాల, కడప. బాడ్మింటన్: పురుషులు (ఫైనల్స్, డబుల్స్) ఎస్ వి. రమణ క్లబ్, కడప; వాలీబాల్: (పురుషులు) గాంధీ మెమోరియల్ క్లబ్, రాజంపేట, (బాలురు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైదుకూరు; టేబుల్ టెన్నిస్: రెడ్డికాయ్ నోడూరు; కబడీ: గాంధీ మెమోరియల్ క్లబ్, రాజంపేట; కుస్తీ: కడప అథ్లెటిక్ అసోసియేషన్.

100 మీటర్ల రేస్: ఆర్. ప్రకాశరెడ్డి, 200 మీటర్లు, ఆర్. ప్రకాశరెడ్డి, 400 మీటర్లు: టి. యానాదయ్య, 800 మీటర్లు: బి. దేవరాజులు, 5000 మీటర్లు: బి. దేవరాజులు 110 మీటర్ల హర్డిల్స్: ఆర్. ప్రకాశరెడ్డి, హైజంప్: ఎ. హెచ్. మోపెస్, బ్రాడ్ జంప్: ఎ. హెచ్. సుందరబాబు, ట్రిపుల్ జంప్: ఎ. హెచ్. సుందరబాబు, పోల్‌వాల్ట్: బి. రంగరాజు, షెట్‌పుట్: జోసెఫ్, జావెలిన్ త్రో: విల్సన్, డిస్కస్ త్రో: జోసెఫ్. 800 మీటర్ల నడక: ఎస్. కగరాజసింగ్ 4×100 మీటర్ల రిలే: పందలూడ్ 4×400 మీటర్ల రిలే: కడప అథ్లెటిక్ అసోసియేషన్.

కలెక్టర్ పతిమణి శ్రీమతి జయసుందరేశన్ బహుమతులు పంచిపెట్టారు.

కేరళపై ఆంధ్ర వీరవిహారం

రంజీట్రాఫీ క్రికెట్‌లో భావన్నచే 5 వికెట్లు తైవసం

అనంతపురం, జనవరి 4: వేడిక్కడ ప్రారంభమైన దక్షిణమండల రంజీట్రాఫీ క్రికెట్ ఫైనల్‌లో ఆట ఆఖరున ఆంధ్ర కేరళను 75 పరుగులకే నిర్బంధించి తరువాతాను మొదటి ఇన్నింగ్స్‌లో ఒకవికెట్ నష్టానికి 171 పరుగులు చేసింది.

ఆంధ్ర ఇన్నింగ్స్‌లో రాజాప్రతాప్, సత్యదేవ్‌ల మొదటివికెట్ జోడా ముఖ్యంగా పేర్కొనదగినది. దీనివల్ల 104 పరుగులు చేకూరాయి. కేరళ కెప్టెన్ తన పౌరుషంలో ఎనిమిది మందిని ప్రయత్నించి చూచినా వారికి, ఆంధ్ర కొరుకుడు పడలేదు.

భావన్న 34 పరుగులు మాత్రమే యిచ్చి అయిదు కేరళ వికెట్లు తీసుకున్నారు.

ఆహారధాన్యాల పంపిణీ. కార్పరేషన్ నిర్ణయం

మద్రాస్, జనవరి 4: ఆహార ధాన్యముల పంపిణీని ప్రస్తుతము రాష్ట్రప్రభుత్వాలకు వదిలివేయాలని ఆహార ధాన్యాల కార్పరేషన్ డైరెక్టర్లు నేడు ఇక్కడ సమావేశమై నిశ్చయించారు.

ఇంతవరకు రాష్ట్రప్రభుత్వాలు సేకరించిన ధాన్యాన్ని స్వాధీనము చేసుకొని రాష్ట్రములు తరలు వుంచి మిగులును అంతరాష్ట్ర రవాణాకు వినియోగించాలని నిశ్చయించినట్లు కార్పరేషన్ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. పాయి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలలో గోధుమల పంపిణీగూర్చికూడా చర్చించారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జనవరి 4: మార్చి నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.45
ముగింపు ధర	31.60

బహిరంగ ప్రకటన

నా పెద్ద తండ్రియైన మింటల సెట్టిగురవయ్యను యే సంతానము లేక తన తమ్ముని కుమార్తెయైన నన్ను బాల్యం నుంచి పెంచి నాకు వివాహం చేసియున్నందున నేను, నా భర్త, పిల్లలను అందరము తన యింటిలోనే యేకకుటుంబముగా వుంటూవున్నాము. సదరు నా పెదతండ్రి మింటల పెదగురవయ్య 70 సంవత్సరములు వయస్సు కలిగి వృద్ధాప్యదశ యేర్పడియున్నందున నా యందు గల ప్రీతితో అక్కరపాక గ్రామములో తనకు గల యావత్తు స్థిరాస్తి భూములను నాకు టైటిల్‌మెంటు పత్రంద్వారా అభ్యసడి పూర్తి హక్కులతో అనుభవించుకొనుచున్నాను. పట్టాలు మొదలైన సర్కారు రికార్డులు నామీదనే యుంటున్నవి. దరిమిలాన సదరు నా పెద్దతండ్రి వృద్ధాప్యదశ యెక్కువగుచూ జబ్బులో బాధపడు యీ సమయమును పురస్కరించుకొని మాకు గిట్టనివారుకొందరు నా పెదతండ్రి మింటల పెదగురవయ్య వలన ప్రయోజనములు మొదలైనవి కల్పన చేసి వాయిదా కొనుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. సదరు అట్టి పనులు యేవిన్నీ చెల్లనివని యిందుమూలముగా యావన్మందికి తెలియచేయుచున్నాను.

కర్ల పూడి పోలమ్మ,
అక్కరపాక గ్రామం, సూళూర్పేటతాలూకా, నెల్లూరుజిల్లా— 1-1-65



మూలపూడిలో ఇటీవల పిడ్డింద్ర బాలాక్షేత్ర భవనమునకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవము జరిపారు. చిత్రంలో ఎడమనుంచి సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ మహాకాళి సత్యనారాయణ (విశ్వామిత్ర) వేదాంతం సత్యనారాయణ (సత్యభామ) పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ చింతా కృష్ణమూర్తి, వెంపటి సత్యం (డాన్సు డైరెక్టరు) వున్నారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 5: "కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	95/100
2. పసి జొన్నలు	68/74.00
3. పచ్చ జొన్నలు	55/65
4. పసుపు	148/168
5. కందులు	113.50/117.75
6. ఎర్రకందులు (చిన్నవి)	107/108
7. పెసలు	100/105
8. మినుములు	70/80
9. అలసలు	
10. నువ్వులు	153/155
11. ఉలవలు	59.00
12. బెల్లము	53/72
13. బియ్యం	160/240
14. చింతపండు	80/115
15. ఉల్లిగడ్డ	25/32.25
16 గోధుమలు	
19 కుసుమలు	89/91
20. నువ్వులు	160/195
21. ఇలాతి పలుకు చిన్నది	102/110
22. ఇలాతి పప్పు. పెద్దది	140/145
23. ఆముదాలు	86/90
24. వత్తి గింజలు	50/70
25. మంచినూని	24.50
26. పెద్ద కందిపప్పు	
27 చిన్న కందిపప్పు	
28 పుచ్చపప్పు	100.00
29 పెసరపప్పు	140.00
30 శనగపప్పు	
31. పరిశనగపప్పు	150
32. లంక పప్పు	
33. ధనియాలు	150/190
34. ఇలాతికాయ.	95/105

వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 5: సమ్రాట్ రాములుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 265—00
2. వెండి 10 గ్రాములు రు. 2—70

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 5:

వెండి కిలోగ్రాం	రు. 275.00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 2.78
స్వానిక (ప్రావక) వెండి (12 కి.గ్రా.)	రు. 264.00
చిల్లరధర	రు. 2-67

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములకు రెడి రు. 243-00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాం

బోల్డు సుపీరియర్ కోడైపట్టాణి	రు. 101.00

ఆముదం

100 కిలో గ్రాం

తిరువత్తూరు	రు. 210.00

కొబ్బరినూనె

క్వీలన్ యం. యస్.	రు. 57.50
ఆలెప్పీ	రు. 56.50
రాజా	రు. 56.50

వేరుశనగ పిండి

(---)72కిలోగ్రాముల బస్తా రు. 36.00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, జనవరి 4: భారత యూనిట్ ట్రస్ట్ యూనిట్‌ల అమ్మకపు కొనుగోలు ధరలు యూనిట్ ఒకటికి సరుసరి రు. 10-50 రు. 10-00 లు. గేవుగూడ యివే ధరలు ఉంటాయి.

హైదరాబాద్ రంజీ జట్టుకు జైసింహ నాయకత్వం

హైదరాబాద్, జనవరి 5: రేపటి నెందన నారంభో యిక్కడ రేరళతోజరగనున్న హైదరాబాద్ రంజీ జట్టుకు ఎం. ఎల్. జైసింహ నాయకత్వం వహిస్తారు.

జట్టులో, అబ్బాస్ అలీబేగ్, హనీఫ్ అహ్మద్, అజీజ్ ఖాన్ (వికెట్ కీపర్), మహేంద్రకుమార్, అజీజ్ — ఎల్ — ఖాన్, గోవిందరాజ్—స్పిన్నర్ జహీర్ అబ్బాస్, జె రావ్, పంకజ్ ఆలీఖాన్: 12 వ మనిషి షాహీద్‌యార్ ఖాన్.

రిజర్వులు: లలిత్ మోహన్, ముస్టఫ్.

సినిమా సంగీతంవల్ల సంప్రదాయంచెడగూడదు

ప్రధాన న్యాయమూర్తి అనంతనారాయణ్ సలహా: శివసుబ్రహ్మణ్యఅయ్యర్‌కు 'సంగీత కళానిధి' బిరుదప్రదానం

మద్రాస్, జనవరి 4: "లోకో భిన్నరుచిః" కొంతమందికి సినిమా సంగీతము యందు వ్యామోహము వుంటుంది; వుండవచ్చు. అయితే దానివలన సాంప్రదాయ సంగీతము భ్రష్టుగాకుండా చూడాలి" అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. అనంతనారాయణ అయ్యర్ చెప్పారు.

విన్న సాయంత్రం మ్యూజిక్ అకాడమీ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ కర్ణాటక సంగీత సంప్రదాయాన్ని విలబెట్టుటకు కృతనిశ్చయంతో పనిచేయాలని విద్వాంసులను కోరారు.

విద్వాన్ శ్రీ కె. వి. నారాయణస్వామిచే ప్రార్థనానంతరము కార్యదర్శి శ్రీ ఆర్. రంగనాథన్ సదస్సును ఉపక్రమించారు. మలేకొ కార్యదర్శి శ్రీ టి. వి. రాజగోపాలన్ శుభసందేశాలను చదివారు. బొంబాయి, కేరళ సర్కార్లు, కేంద్ర మంత్రులు శ్రీయుతులు డి. సంజీవయ్య, పి. ఆర్. పట్టాభిరామన్, విద్యానందకమంగో, శ్రీ ఆర్. కె. మాలవీయా, లోక్‌సభ సభ్యులు, సి. డి. దేశ్‌ముఖ్, మైసూర్ విద్యామంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి, విద్వాన్ ఆర్. అనంతకృష్ణశర్మ, ఉస్తాద్ హరీంజఫర్‌ఖాన్, విదేశాలనుండి ఏషియన్ మ్యూజిక్ సొసైటీ దాని అధ్యక్షుడు శ్రీ రోడ్నీ, ఏషియా సొసైటీ (న్యూయార్కు) హవాయి విశ్వవిద్యాలయం ఈస్టు — వెస్టు సెంటరు సంగీతము ప్రొఫెసరు బర్నారా బి. స్మిత్, శ్రీ సి. వి. వరసింహం శుభసందేశాలు పంపారు.

సంగీత కళానిధి శ్రీ టి. యల్. వెంకట్రామయ్యర్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అనంతనారాయణ్‌కు స్వాగతము చెప్పారు. "లక్షణము, లక్ష్యము రెండు తెలిసివుండాలి. వీనిలో ఏ ఒకటి వున్నా లాభములేదు. మ్యూజిక్ అకాడమీకి లక్ష్యము వుంది. లక్షణమును సాధించుటకు ప్రవీణుల సంఘం వర్షా వర్షము కృషిచేస్తోంది. వారు సమావేశమై ఈ సంవత్సరము శ్రీ అల్తూరు శివసుబ్రహ్మణ్య అయ్యర్‌ను, శ్రీ టి. యస్. సి. వెంకటనారాయణాచార్యులను సన్మానించదలచారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. యస్. అనంతనారాయణఅయ్యర్ అధ్యక్షతకు అంగీకరించినందుకు సంతోషము. వారికి లక్షణము, లక్ష్యము తెలుసును" అని శ్రీ వెంకట్రామయ్యర్ అన్నారు.

తరువాత సదస్సు అధ్యక్షుడు శ్రీ అల్తూరు శివసుబ్రహ్మణ్య అయ్యర్‌కు 'సంగీత కళానిధి' బిరుదును ఇచ్చి బిరుదు పత్రము నిచ్చి సత్కరించారు. అకాడమీతో దీర్ఘకాల సంబంధముంటూ సంగీతముకోసము విశేషముగా కృషిచేసిన శ్రీ టి. యస్. సి. వెంకటవారాయణ చార్యులనుకూడా సత్కరించారు.

సంగీత కళానిధి శ్రీ ముదిగొండన్ వెంకట్రామయ్యర్ సదస్సుకు (శ్రీ శివసుబ్రహ్మణ్యఅయ్యర్‌ను, డాక్టర్ రాఘవన్‌ను, శ్రీ వెంకటవారాచార్యులను సదస్సులకు పరిచయంచేస్తూ వారి పనితీరుపైని వివరించారు.

విద్వాన్ అల్తూరు శ్రీ శివసుబ్రహ్మణ్య అయ్యర్ 1916 లో తిరువిడైమరుదూరులో జన్మించారు. 7 వ ఏట మండి శ్రీ శ్రీనివాస్‌లో కలిసి తమ తండ్రిగారైన విద్వాన్ శ్రీ వెంకటేశ్వరఅయ్యర్ దగ్గర సంగీతము అభ్యసించారు. 1944 లో తిరువాన్కూరు ఆస్థాన విద్వాన్‌గా నియుక్తులైనారు. త్యాగరాజ శిష్యవర్గము వాల్మీకిరాజకి చెందిన శ్రీ శివసుబ్రహ్మణ్యఅయ్యర్ కృతుల పాఠాంతరమునకు, లయ పల్లవులలో ప్రత్యేకతకు ప్రసిద్ధి.

శ్రీ టి. యస్. సి. వెంకటనారాయణ చార్యులు గుంటూరుజిల్లా తక్కెళపాడు అగ్రహారంలో 1912 నవంబరు 26 న జన్మించారు. వీ, శాస్త్రి, వీణకళాప్రవీణులు తెనాలిలోనివారు. శ్రీ నివాసరాఘవాచారి శ్రీమతి లక్ష్మమ్మగార్ల అయిదవ కుమారులు వీరు. అన్న రాఘవాచార్యులవద్ద గాత్ర సంగీతము, వీణ నేర్చుకున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్, సంగీత నాటక అకాడమీ ప్రవీణుల సంఘం సభ్యులుగా సంగీత నాటక అకాడమీ గురుకులము కులపతిగాను పుంటున్నారు. సంగీతములో ప్రభుత్వము నిర్వహించే పరీక్షలలో సంబంధము వుంది. మ్యూజిక్ అకాడమీ ప్రవీణుల సంఘంతోను, దాని కార్యకలాపాలలో 19-9 నుంచి సంబంధమువుంది. సంగీత రచనలుచేసి అందులో వారు చిత్రకవితా ప్రతిభనుప్రదర్శించారు.

శ్రీయుతులు బి. కృష్ణమూర్తిశాస్త్రి అన్నాస్వామిభాగవతార్, విద్వాన్ పాల్‌ఘాట్ మణిఅయ్యర్ శ్రీ కె. చంద్రశేఖరన్, శ్రీ ఎఫ్. వాన్‌లాన్‌స్పర్జీ, శ్రీ సేతురామన్, బిరుదు ప్రశంసాపత్ర గ్రహీతులను అభినందించారు.

విద్వాన్ శివసుబ్రహ్మణ్యఅయ్యర్, శ్రీ వేంకట వారాయణాచార్యుల తమకు జరిగిన గౌరవానికి సముచిత సమాధానము ఇచ్చారు.

అకాడమీ నిర్వహించిన సంగీత పోటీలలో నెగ్గినవారికి సదస్సు అధ్యక్షుడు బహుమతులు పంచిపెట్టారు. ఈ సంవత్సరం కార్యక్రమాల్లో పాల్గొన్న సబ్ సీనియర్‌లాయకుడు ఎ. సుందరేశన్, జూనియర్ మృదంగం విద్వాన్ శ్రీ బాలసుందరం కన్నన్, జూనియర్ మ్యూజిషియన్ శ్రీమతి సీతాలక్ష్మి వెంకటేశన్‌కు ప్రత్యేక బహుమతులు ఇవ్వబడినవి.

విద్వాన్ అలత్తూరు శివసుబ్రహ్మణ్యం అయ్యర్ పుదుకోట దక్షిణామూర్తి పిళ్లై, అలత్తూరు వెంకటేశఅయ్యర్‌ల పేరు వచ్చేదిపాడి నుండి కంజీరా, మృదంగములలో రెండు బహుమతులను ఏర్పాటు చేయుండటంవల్ల డాక్టర్ వి. రాఘవన్ వెల్లడించారు.

అధ్యక్షోపన్యాసములో శ్రీ అనంతనారాయణఅయ్యర్ ఇలా చెప్పారు: "ఈ నాడు సంప్రదాయ సంగీతము విస్తృతమవుతోందిగాని లోతుగా వుండటంలేదు. వ్యాప్తికేవలం అభివృద్ధిసూచకంగాదు. ప్రజలలో భిన్న అభిరుచులు వుంటాయి. సినిమా సంగీతమునుయందు వ్యామోహముయున్నవారితో పేచీలేదు. సంప్రదాయ సంగీతాన్ని అర్థము గ్రహించేవారికి సినిమా సంగీతము నచ్చదు. ఈ రెంటి కలయికకూడదు. దానివలన సంప్రదాయ సంగీతము సంకరమగకూడదు.

మనదేశములో అనాదినుంచి సంగీతము భక్తితో కూడివుంది. కీర్తన రచయితలు తమ సంగీతమును భగవంతునికి అంకితముచేశారు. సంగీతాన్ని వారు మరొకదానికి వినియోగించలేదు. ఇతరదేశాలలో సంగీతానికి ప్రకృతి వైచిత్రాలు వస్తువుగా వుంటున్నది. భారతీయసంగీతములో ఇతర రసాలువున్నాఅన్నింటి లక్ష్యము ఒక్కటే, అది భక్తి."

స్వరముకంటె రాగాలవైన ప్రధానమని రాగమునకు ఒకవిధమైన ప్రత్యేకత వున్నదని శ్రీ అనంతనారాయణఅయ్యర్ అన్నారు.

శ్రీ కె. ఆర్. సుందరంఅయ్యర్ ధన్యవాదములు సమర్పణచేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, జనవరి 7

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 ఎ. ఎమ్. మాణిక్యవీణ: వీణ 7-45 సంగీత శిక్ష 8-15 విజయవాడలైవ్.

మ. 11-45 (విజయవాడనుండి రిలే) 12-15 బి॥ సె॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 చిత్రసీమ 2-00 సుగం సంగీత్ 2-20 గంగూబాయ్ హంగల్.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి॥ సె॥ 7-15 బి॥ సె॥ 7-45 (మద్రాస్ నుండి రిలే) 8-45 పన్నాలాల్ ఘోష్: వేణువు 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ॥ సె॥ 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ॥ సె॥ 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ॥ సె॥ 12-15 లలిత సంగీతము: 12-30 ఎ॥ సె॥ 1-00 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ 1-30 ఎ॥ సె॥ 2-10 గానుడు.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ॥ సె॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమం 6-40 సంగీతం దాసి ఎమ్. బాలకృష్ణ 7-45 ఎ॥ సె॥ 8-30 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ 8-45 ఎ॥ సె॥ 9-15 (ఢిల్లీనుండి రిలే) 9-30 ఎ॥ సె॥ 10-35 ప్రసార సమాప్తి.

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ॥ సె॥ 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ॥ సె॥ 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ॥ సె॥ 12-15 లలిత సంగీతము: 12-30 ఎ॥ సె॥ 1-00 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ 1-30 ఎ॥ సె॥ 2-10 గానుడు.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ॥ సె॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమం 6-40 సంగీతం దాసి ఎమ్. బాలకృష్ణ 7-45 ఎ॥ సె॥ 8-30 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ 8-45 ఎ॥ సె॥ 9-15 (ఢిల్లీనుండి రిలే) 9-30 ఎ॥ సె॥ 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తిరంజని: 7-15 చతురంగం 7-30 షేక్ నాగూర్ సోదరులు: నాదస్వరం 8-15 ప్రాంజలి 8-30 ఎమ్. ఆర్. జానకిరామన్.

మ. 11-30 లలిత సంగీతం: 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 షేక్ నాగూర్ సోదరులు: నాదస్వరం 1-30 వాద్య సంగీతం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-30 పిల్లల సంగీతం 7-45 (మద్రాసు నుండి రిలే) 8-45 లలిత సంగీతం: 9-30 (హైదరాబాద్‌నుండి రిలే) 10-35 ప్రసారసమాప్తి.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తిరుప్పావై, తిరువెంబావై 7-30 ఎ. వి. సుబ్రహ్మణ్యం: వయోలిన్ 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలకు 1-00 మహిళామండలి 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 ఉన్నత పాఠశాలకు.

సా. 5-30 లక్ష్మీకృష్ణమూర్తి 6-20 గ్రామస్థులకు (లలితం) 7-00 శెయిది విళక్కం 7-30 ఆటల సమీక్ష (లలితం) 7-40 పాడి పయగువోం 7-50 నాటక (లలితం) 8-05 గీత మంజరి 9-00 లక్ష్మీకృష్ణమూర్తి 10-30 ప్రసార సమాప్తి.

పన్నులు లేకుండానే సంక్రాంతి పండుగ

కొరత తీర్చడానికి ప్రభుత్వం ఏర్పాట్లు: శ్రీ బలరామిరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5:

పన్నులు లేకుండా సంక్రాంతి పండుగ గడుపవలసివచ్చేట్లు కనిపిస్తోంది. జంటనగరాలలోను, రాష్ట్రంలోను పప్పులకిరువు తీర్చడానికి ప్రభుత్వం ఏర్పాటుచేస్తోందని వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ బలరామిరెడ్డి యిలా అన్నారు: "జంటనగరాలలోనే కాక రాష్ట్రంకూడా కందిపప్పు, పెసరపప్పు కొరతగా వున్నది. పెసరపప్పు మధ్యప్రదేశ్, రాజస్థాన్ మున్నగుచోట్లనుంచి దిగుమతి చేసుకుంటున్నాము. కందిపప్పు క్రొత్తది వస్తోంది. కందిపప్పు ఎంతవరకు దొరుకుతుందో చూడమని సివిల్‌సప్లయి డైరెక్టరును పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ సర్వటనకు పంపాము. కందిపప్పు కొరత కనిపిస్తోంది. కొత్తపంట రాకలో ఆకొరత కొంత తీరవచ్చు. కొరత వెలకై మిగులు మాసాలలో తగిన నరుకు నిల్వచేసుకోవలసి ఉన్నది. అందుకు గిడ్డంగులు అవసరం. గిడ్డంగులుకూడా నిర్మాణం చేస్తున్నాము. కందిపప్పు ఉత్తర ప్రదేశ్ వారు ఇస్తామని అన్నారు. పెసరపప్పు రాజస్థాన్‌నుంచి వస్తుంది. పండుగనాటికైనాకొంత పప్పు దిగుమతిచేయ యత్నిస్తున్నాము. పప్పులపై కంట్రోలులేదు. మధ్యప్రదేశ్, పంజాబులనుంచి ఇచ్చిరావడానికి కొంత విరోధము యేర్పాటు చేస్తున్నవి ఆ రాష్ట్రాలు 500 టన్నుల పెసరపప్పు పంజాబునుంచి వస్తుంది. వేయిటన్నులు రాజస్థాన్ పెసరపప్పు తెప్పిస్తున్నాము. మొదట వర్తకులు పంజాబ్‌వెడితే ప్రభుత్వ ప్రతినిధులకు పంపించమన్నారు. ప్రభుత్వ ప్రతినిధిని పంపాము. ఆయన తిరిగి ఇవాళ వచ్చారు. పంజాబ్ తరువాత మరి500 టన్నులపప్పు ఇస్తామన్నది కందిపప్పు ఉత్తర ప్రదేశ్‌నుంచి పుష్కలముగా రావచ్చు.

"ఇప్పటికే నేను ఢిల్లీనుంచి వచ్చాను. ఎరువులు, క్రిమి సంహార ద్రవ్యాలు పుష్కలంగా ఇప్పించాలని కోరాము. పెద్ద ప్రాజక్టులుకూడా కేంద్రం తీసుకోవాలని అన్నాము. ప్రణాళికా సంఘ టీటిపారుదల, వ్యవసాయ ఉపసంఘాలలో నేను సభ్యుడను. ఆ సంఘానికి ఈసంగతి చెప్పాను.

"గోధుమలు జంటనగరాలకి కొంత వచ్చాయి. మనదేశంలోనే ఓడనుంచి రావడం, ప్రజకు అందివ్వడం జరుగుతోంది. మనకు ఇంకా హెచ్చు గోధుమ ఇవ్వాలని కేంద్రాన్ని కోరాము.

"కర్నూలులో వేయిబస్తాలవప్పు వర్తకుల దగ్గర ఉన్నది. కలెక్టర్‌కు దానిని పప్పజెప్పివచ్చాను. ఆయన ప్రజకు కేటాయిస్తారు.

"రాష్ట్రంలో ధాన్య సేకరణ బాగా జరుగుతోంది. అందులో నూటికి 25 వంతులు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుంది."

అణుబాంబుపై రహస్యచర్చ

కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదించే సూచన

కాంగ్రెస్‌నగర్, జనవరి 4: దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభల సందర్భంలో అణుబాంబు వ్యతిరేకాన్ని గూర్చి రహస్య చర్చకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదించగలరని తెలుస్తున్నది.

అఖిలభారత కాంగ్రెస్‌సంఘం సభ్యులు ఒక 138 మంది ఈ చర్చకు అభ్యర్థించారు. ఇటీవల కాంగ్రెస్ కార్యవర్గం కూడా ఈ అభ్యర్థనను గూర్చి పరిశీలనచేసింది.

అంతేగాక ఈ సభలకు వచ్చిన అనధికార తీర్మానాలలో కూడా "బాంబు వమన్య" కు బాలెట్‌లో ప్రముఖస్థానం లభించింది.

వైనా అణ్వస్త్రపరీక్ష జరిపివున్నదృష్ట్యా భారతదేశం ఈ బాంబును నిర్మించాలా, అక్కరలేదా అన్న విషయంపై ఈ చర్చ జరుగుతుంది.

125 అనధికార తీర్మానాలు

దుర్గాపూర్ మహాసభలో సి. సి. ప్రవేశపెట్టడానికిగాను 125 అనధికార తీర్మానాలను గురించిన నోటీసులు వి.జి.సి.సి కార్యాలయానికి చేరాయి. అణ్వస్త్రనమన్య, పైసా పన్నుల తగ్గింపు, పట్టణాలలోని అస్తులపై పరిమితులు, అనార్జిత ఆదాయాలపై ఎక్కువగా పన్నువిధింపు మొదలైన సమస్యలను గురించి ఈ తీర్మానాలు వచ్చాయి.

రెండే అధికార తీర్మానాలు

ఈ మహాసభలలో రెండే అధికార తీర్మానాలు చర్చకు వస్తాయి. (1) ఆర్థిక సమస్యల మీద (2) అంతర్జాతీయ పరిస్థితిమీద. ఆర్థికపరిస్థితికి సంబంధించిన తీర్మానాన్ని శ్రీ నందా రచించారు. అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానాన్ని శ్రీ స్వరన్‌సింగ్ రచించారు. జనవరి 6, 7 తారీఖులలో సమావేశమైనప్పుడు కార్యవర్గం ఈ తీర్మానాలను ఖరారుచేసింది.

మద్రాసు రాష్ట్రంలోను, సింహళంలోను తమిళ తుపానుదెబ్బపై గూడా ఒక తీర్మానాన్ని కార్యవర్గం తర్చిస్తుంది.

ఇప్పటికి అనుకుంటున్న దాన్నిబట్టి జవహర్‌జ్యోతి ఇచ్చటికి జనవరి 7 న చేరుతుంది. ఆరోజున కాంగ్రెస్ అధ్యక్షుడు దానిని స్వీకరిస్తారు. పతాకఉత్సవం జరగడానికి కొంచెముందుగా ఈ జ్యోతిని పరిగ్రహించడం జరుగుతుంది. సభలు జరుగుతున్నంతకాలము ఈ జ్యోతి ఏ. ఐ. సి. సి. పందిళ్లముందు వుంచబడుతుంది.

దాదాపు 12 వేల మంది ప్రతినిధులకు, ప్రేక్షకులకు ఇక్కడ వసతులు కల్పించబడుతున్నాయి. కాంగ్రెస్ సభలనుగురించి ఇచ్చటకు పరిసరాలలోవున్న గ్రామప్రజలలో ఉత్సాహంగా ప్రబలుతున్నది.

కాంగ్రెస్ మహాసభం తాలూకు బహిరంగ సభలు జరుపుకునేందుకుగాను ఇచ్చట ఒక పెద్ద మైదానం సిద్ధం చేయబడుతున్నది. ఇది ఇక్కడ కొత్తగా నిర్మితమైన విధాన్ చంద్ర రైల్వే స్టేషన్‌కు ఎదురుగావుంది. ఇందులో దాదాపు 10 లక్షలమంది జనం పడతారు.

రైల్వేవారు, ఇంకా ఇతర రవాణా సర్వీస్‌వారు ప్రేక్షకుల వీలుకోసం బహ్మాండమైన ఏర్పాట్లు చేశారు.

శాస్త్రి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

రిపబ్లికన్‌పార్టీ సంకల్పం

నాగపూర్, జనవరి 4: పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోగా తమపార్టీ కోరికలను ప్రభుత్వం తీర్చనిపక్షంలో, బడ్జెట్ సమావేశంలో శాస్త్రి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి భారత రిపబ్లిక్ పార్టీ సంకల్పించింది.

ఆపార్టీ అధ్యక్షుడు శ్రీ బి. కె. గైక్వాడ్ నేడు ఈ విషయాన్ని ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు. ఈ తీర్మాన ప్రతిపాదనలో తమపార్టీలు పార్లమెంటులోని ఇతర ప్రతిపక్షాల సహకారాన్నికూడా అర్థిస్తుందన్నారు.

పార్లమెంటు వచ్చేవరకూవేచి సమయంలో తమపార్టీ వాలంటీర్లు పార్లమెంటు భవనం ముందు సత్యాగ్రహం చేయగలరనికూడా శ్రీ గైక్వాడ్ అన్నారు.

మంగుళూరు-మద్రాసుమధ్య ఎక్స్‌ప్రెస్‌బండి నడపాలి

పాల్ఘాట్, జనవరి 4: వేగంగా నడిచే రెండు ఎక్స్‌ప్రెస్‌రైళ్లను మంగుళూరు-మద్రాసు, కోయంబత్తూరు-తిరుచనాపల్లి మధ్య ప్రవేశపెట్టాలని డివిజన్ రైల్వే వాడకందారుల సలహాసంఘం గలవెం 30 న జరిగిన సమావేశంలో సిఫార్సుచేసింది. పోర్ మాడు-కొచిన్ హార్బరులమధ్య నడిచే ప్యాసెంజరుబండ్లను మంగుళూరు-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లకు కలపాలనికూడా సలహాఇచ్చింది. వచ్చే ఫిబ్రవరినుంచే ఇవి అమలు జరగాలని కోరింది.



1962-63 సం. లో ప్రభుత్వ రంగసంస్థలలో ఉత్తమంగా నిర్వహించబడిన వాటికి రాష్ట్రపతి బహుమతులను ఈ నెల 2-న భారీ ఇంజనీరింగుశాఖమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ పంచిపెట్టారు. ఐ. టి. ఐ. మేనేజింగు డైరెక్టరు శ్రీ ఉమా శంకర్ ప్రథమ బహుమతి నిందుకున్నారు.

కేంద్రప్రభుత్వ సిబ్బందికి కరువుభత్యం హెచ్చింపు

ప్రభుత్వానికి సాలీనా 30.78 కోట్లు అదనపు ఖర్చు: 21 లక్షలమందికి లాభం

న్యూఢిల్లీ, జనవరి 4: కేంద్రప్రభుత్వం తన సిబ్బందికి దాస్‌కమిషన్ సూచన ప్రకారం కరువుభత్యాన్ని అధికం చేయటానికి నిశ్చయించింది.

ఈరీత్యా దాదాపు 21 లక్షలమందికి రు. 7.50 ల నుంచి రు. 69 ల వరకూ కరువుభత్యం అదనంగా లభిస్తుంది. ప్రభుత్వానికి సాలీనా 30.78 కోట్లరూపాయల అదనపుఖర్చు తగులుతుంది.

ఈ హెచ్చింపు అక్టోబరు (1) నుంచీ అమలులోవున్నట్లుపెంచుతారు. ఈ విషయంలోనూ కరువుభత్యాన్ని హెచ్చింపేటప్పుడు జీవన వ్యయం పెరుగుదలతో ఎంత శాతానికి పరిహారం ఇవ్వాలనే విషయంలోనూ దాస్ కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించింది. కరువుభత్యం ఇచ్చేనెల జీతపు పరిమితి నిరూ. 600/-ల నుంచి రూ. 1200/-లకు పెంచాలని కమీషన్ చేసిన సిఫార్సుకు మాత్రం ఇంకా అంగీకరించలేదు.

ఇప్పుడు ఈ హెచ్చింపు రు. 6001/-ల జీతంరకూ వర్తిస్తుంది. అయితే రు. 669/-ల జీతంవరకూ సర్దుబాట్లు జరుగుతాయి.

నెలజీతం 70 నుంచి 109 వరకూ వుండేవారికి ఇంతకుముందు 20-50 కరువుభత్యంవుండేది: అక్టోబరునుంచీ వారికి మరి 7-50 ముడుతుంది. వీరివిషయంలో జీవన వ్యయాధికృతా పరిహారం 90 శాతంవుంది, నెలజీతం 110 నుంచి 141 వరకూ వుండేవారికి 42 రూ. లు భత్యం ముడుతుంది. ఇదివరకటికంటే ఇది 16-50 ఎక్కువ. ఈ వర్గానికి లభించిన పరిహారం 85 శాతం. 150 నుంచి 209 వరకూ నెలజీతంగలవారికి భత్యం 54, అంటే పూర్వంకంటే 12 ఎక్కువ, ముడుతుంది. 210-299,300 399 నెలజీతాలు వుండేవారికి భత్యం 66 లభిస్తుంది. వీరిలో మొదటివర్గానికి పెరుగుదల 16, రెండవ వర్గానికి 16-45. 400-599 జీతం వుండేవారికి 75 రు, లు భత్యందొరుకుతుంది. వీరి పందర్భంలో పెరుగుదల 50 నుంచి 69 వరకూ వుంటుంది.

దాస్ కమీషన్ నివేదిక 90 పేజీలలో, మూడుభాగాలు వున్నదటంతో త్వరలోనే దాని ప్రచురించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కేంద్రప్రభుత్వ సిబ్బందిసంఘం సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ తక్కువ జీతాలవారి విషయంలో హెచ్చింపు ఆశాభంగం కలిగిస్తోందన్నారు.

పశ్చిమబెంగాల్‌లోని ఈ సమాఖ్య సంఘటన సంఘం, అధ్యక్షుడు కె. జి. బోస్ ఈ భత్యం హెచ్చింపు ధరల పెరుగుదలకు అనుగుణంగా లేదనీ, కనుక తృప్తికరంగా లేదనీ అన్నారు.

గురుగ్రహంపై కొత్త వెలుగు

అమెరికా శాస్త్రజ్ఞుని ప్రతిభ

బోల్డర్ (కొలరాడో), జనవరి 2: గ్రహాలు అన్నిటిలోకి పెద్దది, ప్రకాశంలో ద్వితీయమైనదీ అయిన 'గురు' గ్రహానికి సంబంధించిన ముఖ్యమైన కొత్త సమాచారం నేడిక్కడ వివరించబడినది.

ఈ పరిశోధన 'గురుగ్రహం'నుంచి వెలువడే రేడియోతరంగ ప్రసారాలకు సంబంధించినది. ఇంతవరకు వీటి ప్రవృత్తి శాస్త్రజ్ఞులను తికమకపెడుతూ ఉండేది.

కొలరాడో విశ్వవిద్యాలయంలో జియోఫిజిక్సులో డిగ్రీకోర్సు చదువుతున్న బార్జి ఎ. డల్క్ కొంతకాలంగా గురుగ్రహం యొక్క 12 ఉపగ్రహాలలోని మొదటి ఉపగ్రహానికి, రేడియోతరంగ ప్రసారాలకు సంబంధం ఉన్నదనే సిద్ధాంతంపై పరిశోధనలు సల్పుతున్నారు.

ఇటీవల మాంట్రియల్‌లో అమెరికా భౌగోళ శాస్త్ర వ్యవహారాలసంఘం సమావేశమైనప్పుడు ఆయన కొత్తసంవత్సరం ముందురోజు గురుగ్రహంనుంచి వెలువడే రేడియో ప్రసారాలు భూమిని చేరుకుంటాయని చెప్పారు.

ఆవిధంగానే కొత్తసంవత్సరం ముందురోజు బోల్డర్‌కు పశ్చిమంగా పర్వతాలలో ఉన్న ఉన్నతప్రదేశంలోని ప్రయోగశాల శ్రీ డల్క్ చెప్పినవిధంగా గురుగ్రహంనుంచి వచ్చిన రేడియోతరంగాలు సమోదైనాయి.

ఈ విశ్వవిద్యాలయం జియోఫిజిక్సు శాఖాధ్యక్షుడు డా. జేమ్స్ డబ్ల్యు. వార్విక్. ఆయన క్రిందనే శ్రీ డల్క్ పరిశోధన చేసినన్నారు. ఈ పరిశోధనవల్ల ఈ గ్రహంనుండి వెలువడే రేడియో తరంగాలనుగూర్చి, ఈ రేడియో తరంగాలు గ్రహంచుట్టూ ఉన్న ధార్మికశక్తి మండలాలమధ్యకల సంబంధాన్ని గూర్చి మరికొంత సమాచారాన్ని తెలుసుకోవటానికి వీలు ఏర్పడుతున్నదని డాక్టర్ జేమ్స్ అన్నారు.

బ్రిటిష్‌పారాచ్యూట్ దళంరాక

నలుగురు ఇండోనీషియన్ల అరెస్టు

సింగపూరు, జనవరి 4: ఇటలకు పమీపంలో మలేషియాకు చెందిన సముద్ర జలప్రాంతంలో అక్రమంగా వచ్చిన నలుగురు ఇండోనీషియన్లను నౌకాబలాధికారులు అరెస్టు చేసిన వెంటనే ఒక బ్రిటిష్ పారాచూట్‌దళం వేడివటకు వచ్చింది. ఇందులో 50 మంది వున్నారు.

సమితినుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఇండోనీషియా ప్రకటించి వున్నందున తాము అత్యవసర చర్యలు కొన్నిటిని తీసుకుంటున్నట్లు మలేషియా ప్రకటించింది. ఇండోనీషియా అదేపనిగా దాడులుసాగిస్తే తమకు సహాయపడవలసిందిగా సమితిని మలేషియా కోరివున్నది:

మలేషియా జాతీయ రక్షణనిధికి గత ఏడాది ఆఖరువరకు 1855983 డాలర్లు లభించినట్లు ప్రకటన వెలువడింది. మొత్తం 330 లక్షల డాలర్లు వసూలుచేయాలని సంకల్పించారు.

ఇద్దరు చైనా ఉపప్రధానులకు ఉద్వాసన

ఆరోగ్యమంత్రికూడా తొలగింపు

పెకింగ్, జనవరి 4: ఇదివరలో అనగా 1959 లో రష్యాతో తగాదా ప్రారంభమవుతున్న కాలంలో రక్షణమంత్రి పదవినుంచి తప్పించబడిన మార్షల్ పెంగ్-టీ-హాయి ఇప్పుడు ఉపప్రధాని పదవినుంచి తొలగింపబడ్డాడు. జాతీయ ప్రజాకాంగ్రెసు ఆమోదించిన 16 గురు ఉపప్రధానులలో ఈయన పేరులేదు.

పార్టీ వ్యవసాయ విభాగం నిపుణులలో ఒకరయిన టెంగ్-జి-హాయికూడా తప్పించబడ్డాడు. ఈ ఇద్దరి స్థానాలలో షాంఘై మేయరు కో-చింగ్-షీ, క్వాంటుంగ్‌బ్యూరో ప్రథమ కార్యదర్శి టావో-చూ నియమితులైనారు. మంత్రులు, ప్రభుత్వ కమీషన్ల అధ్యక్షులు కలిసి 46 మంది వున్నారు. ఈ జాబితాలోకూడా కొద్దిమార్పులే వున్నాయి. ప్రజారోగ్యమంత్రిణి లి-టె-చువాన్ స్థానే లియన్-సిన్-హుంగ్ నియమించబడ్డారు.

గుప్తఆస్తుల స్వాధీనానికి కొత్త అధికారాలు

కేంద్రప్రభుత్వ నిర్ణయం: త్వరలో ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, జనవరి 4:

బంగారము, బులియన్, ఆభరణాలు ఇంకా సోదాల ద్వారా పట్టుకున్న గుప్త ఆస్తులను స్వాధీనం చేసుకోటానికి తగు అధికారాలు గ్రహించాలని కేంద్రప్రభుత్వం అత్యున్నతస్థాయిలో నేడు నిర్ణయించింది.

ఒక ఆర్డినెన్సుద్వారా స్వీకరించే యీ అధికారంలో, బకాయిపడ్డ వారినుంచి పన్ను వసూలుచేయటానికి వీలవుతుంది. గుప్త ఆస్తుల విషయంలో, ప్రభుత్వానికి రావలసిన పన్నులను రాబట్టటానికిగూడా యిది ఉపకరిస్తుంది.

తమ గుప్త ఆదాయాలను బహిరంగంగా వెల్లడించేవారి విషయంలో కొంత దయచూపాలని గూడా ప్రభుత్వం నిశ్చయించింది. అలాంటి వారిని ప్రాసిక్యూటు చేయరు. ఆదాయాన్ని తెలుపకుండా గుప్తంగా ఉంచినందుకు వారికి పడవలసిన శిక్షను రద్దుచేయటమో లేక తగు విధంగా తగ్గించటమో చేస్తారు.

ఆదాయపుపన్ను చట్టాన్ని సవరించటం ద్వారా, ప్రభుత్వం యీ అధికారాలను స్వీకరించనున్నట్లు తెలుస్తున్నది.

పన్ను ఎగవేతను నిరోధించటానికాను ఆదాయపుపన్నును చట్టానికి, యితరత్ర అవేక సవరణలు చేసిఉన్న సంగతి విదితమే. గుప్త ధనాన్ని పట్టుకోటానికి ఆదాయపుపన్ను శాఖ కొనసాగిస్తున్న సోదాలను తాను క్రమంగా ఉద్ధృతం చేస్తున్నది. అయితే యితరత్ర జరిగిన సోదాలు, దాడులలో గడించిన అనుభవం దృష్ట్యా, యీ చట్టంలోని కొన్ని నిబంధనలను మరికొంత బిగించటమో, లేక కొన్ని రంగాల్లో విస్తరింప జేయటమో అవసరమని తేలింది. ఈ కారణంచేత ప్రభుత్వం, యీ అధికారాలను స్వీకరిస్తున్నది.

రష్యా ప్రధాని భారత్ సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 4: భారత్ సందర్శనకు శ్రీ శాస్త్రి ఇచ్చిన ఆహ్వానానికి పోవియట్ ప్రధాని శ్రీ కోసిజిన్ ఆమోదం తెలిపారు. రష్యా రాయబారి శ్రీ రోడియన్‌వ్ నేడు శ్రీ శాస్త్రిని కలుసుకుని ఈ విషయం వెల్లడించారు. తమ కృతజ్ఞత కూడా తెలియజేశారు. రష్యా సందర్శనకు శ్రీ కోసిజిన్ పంపిన ఆహ్వానాన్ని శ్రీ శాస్త్రి ఆమోదించినందుకు అభినందనలు చెప్పారు. తేదీల విషయం రాయబార స్థాయిలో నిర్ణయిస్తారు. నూతన సంవత్సర శుభాకాంక్షలనుకూడా శ్రీ రోడియనోవ్ తెలిపారు.

ఉత్తర వియత్నాంకు రష్యా మద్దతు

మాస్కో, జనవరి 5: ఇండో చైనా వ్యవహారంలో ఉత్తరవియత్నాం రష్యా పూర్తిగా బలపరుస్తున్నది. లావోస్ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ సమావేశం జరపాలని కూడా రష్యా కోరింది.

అయితే అమెరికా మాత్రం ఇటువంటి సమావేశం జరగడానికి సుముఖంగాలేదు. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగశాఖవారు నిన్న వాషింగ్టన్‌లో ప్రకటించారు.

టి. ఎస్. ఇలియట్ అస్తమయం

ప్రఖ్యాత కవి: నాటకకర్త

లండన్, జనవరి 5: ప్రఖ్యాత కవి, నాటకకర్త, విమర్శకుడు శ్రీ టి. ఎస్. ఇలియట్ నిన్న తమ 76-వ యేట లండన్‌లోని తమ స్వగృహంలో మరణించారు.

"వేస్ట్‌లాండ్" "ఫోర్ క్వార్టెట్స్" మొదలైన కావ్యాలను, "ది కాక్‌టెల్‌పార్టీ" "మర్డర్ ఇన్ ది కెథెడ్రల్" మొదలైన నాటకాలను రచించి ధామస్ స్టియర్న్స్ ఇలియట్ ప్రపంచ ప్రశస్తిని సంపాదించుకున్నారు.

టి. ఎస్. ఇలియట్ అమెరికాలో మిస్సౌరీ రాష్ట్రంలో పెంట్ లూయా అనేచోట జన్మించారు. ప్రఖ్యాతమైన బోస్టన్ కుటుంబంలో పుట్టారు. ఆ తర్వాత ఆయన బ్రిటిష్ పౌరసత్వాన్ని స్వీకరించారు. అమెరికా, బ్రిటన్‌లు రెండు ఆయన్ను సరళమర్యాదలు చేశాయి. గత సెప్టెంబరులో అమెరికా అధ్యక్షుని స్వతంత్ర పదకం ఆయనకు బహూకరించ బడింది. బ్రిటన్‌లో "ఆర్డర్ ఆఫ్ మెరిట్"ను పొందారు. 1948 లో ఆయనకు నోబెల్ బహుమతి లభించింది. ఫ్రాన్సు కూడా ఆయన్ను ఉత్తర గౌరవంతో సంభావించింది.

టి. ఎస్. ఇలియట్‌ను 20 శతాబ్దపు ఆంగ్ల కవిత్వానికి సృష్టికర్త అని అభివర్ణిస్తారు.

మార్కాపురం దగ్గర రైలు ప్రమాదం

ఇద్దరికి గాయాలు: రాకపోకలకు ఆటంకం

మద్రాస్, జనవరి 4: గుంటూరునుంచి రోణాంగి వెడుతున్న ప్రయాణీకుల రైలు పెట్టెలు ఏడు ఆదివారం రాత్రి 9-52 నిమిషాలకు పట్టాలు తప్పినందున సరకుల రాకపోకలకు ఆటంకము ఏర్పడినట్లు గుంతకల్లు డివిజన్ సూపరింటెండెంటుమండి అందిన తంతివార్తద్వారా తెలుస్తోంది.

దోనకొండ - గుంతల్లు జక్షన్‌లో గజ్జికొండ, మార్కాపురంల మధ్య ఈ ప్రమాదము సంభవించినట్లు తెలుస్తోంది.

297 నంబరు వంతెనమండి కుడివైపు మొదటి బోయింటుకు ఇరువైపుల ఏక్సిల్ ఈడి ప్రమాదము జరిగినచోట పడివున్నాయి.

సరకుల రాకపోకలు ఏర్పడేవరకు ప్రయాణీకులను చేరవేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.

CYCLE

REGD No. 89979

KNOW YE ALL that I, Vanaparnala Veeraramachar yulu, trading as Veerarama Thread Company, Gudivada, has sold away my cycle Brand Sewing thread Trade Mark No. 89979 (Class No. 23) Registered under Certificate No. 35967 dated 14—12—43 without good will to Sri Varada Nagabhushanam of Gudivada under assignment deed dated 15-2-64 and received the full value thereof.

వానపాముల వీరరామాచార్యులు,
31-12-64 | గుడివాడ.

చౌకధరలకు తెలుగు మహాకావ్యాల ప్రచురణ

రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ కార్యనిర్వాహకవర్గం ఈనెల 1-వ తేదీన డా॥ బి. గోపాలరెడ్డి అధ్యక్షతన సమావేశమై కొన్ని ప్రధానమైనతీర్మానాలను గైకొన్నది.

గతవేంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవంలో 'కళాప్రపూర్ణ' బిరుదును పొందిన అకాడమీ సభ్యులైన మహామహోపాధ్యాయ శ్రీ కాశీ కృష్ణాచార్య కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణలకు సమావేశారంభంలో అకాడమీ అభినందనలు తెలిపింది.

1964-65 సంవత్సర కాలానికి తెలుగులో ఉత్తమగ్రంథాలకు బహుమతులను ఇచ్చేందుకై దిగువ పేర్కొన్న రెండు విషయాలను నిర్ణయించింది. షేక్స్‌పియర్ సాహిత్యంపై విమర్శనాత్మక పరిశీలన. "తెలుగు కావ్యాలలో బుర్రకథల్లో".

ఈ రెండు అంశాలపై రచించిన గ్రంథాలను అకాడమీకి అందజేయడానికి తుదిగడువు 1965 డిశంబర్ 31.

27 తెలుగు మహాకావ్యాలను చౌకధరలకు అందుబాటులోనికి వచ్చేవిధంగా ప్రచురించాలని ఒక్కొక్కదానికి 30 పేజీల వంతున సమగ్రమైన ఉపోద్ఘాతాలు చేర్చాలనీ, 15 తెలుగు ప్రాచీనకావ్యాలను సంక్షిప్తంగా ప్రచురించాలని అకాడమీ సంకల్పించింది.

తెలుగు మహాకావ్యాలలోని అత్యంత విశిష్టమైన కవితను 8 సంపుటాలుగా ప్రచురించాలని కూడా అకాడమీ నిర్ణయం గైకొన్నది.

చౌకధర ప్రచురణలు డెమ్మీ ఆక్టేవో సైజులో 200 పేజీలతో కూడి ఉంటాయి. ఒక్కొక్కటి రూపాయినంతున ధర ఉంటుంది.

ఈ ప్రచురణ కార్యక్రమం ఐదు సంవత్సరాలకాలంలో నిర్వహిస్తారు.

వేమన పద్యాలలో 1300 కు పి. పి. బ్రౌన్‌చేసిన ఆంగ్లానుకృతిని, తెలుగు మూలంతోసహా వర్తమాన అర్థికసంవత్సరాంతంలోగా ప్రచురించాలని నిర్ణయించారు. వేమన పద్యాలకు బ్రౌన్ ఆంగ్లానుకృతి ప్రతి మద్రాస్ప్రభుత్వ ప్రాచ్యభాషా లిఖిత పత్రగ్రంథాలయంలో ఉన్నది.

వీలైనంతగా తెలుగు పండితులు భారతీయ భాషలు అధ్యయనంచేయడాన్ని ప్రోత్సహించాలనీ, ఈ కార్యక్రమంలో భాగంగా, ఎమ్. ఎ. విద్యార్థులకు కలిగిన తెలుగు పండితుడిని వచ్చే విద్యాసంవత్సర కాలంలో పూనాలో 12 నెలపాటు మరాఠీ భాషాధ్యయనం చేసేవిధంగా, నెలకు 250 రూపాయల స్కాలర్‌షిప్‌తో పంపి, తద్వారా, తెలుగు మరాఠీగ్రంథాల భాషాంతరీకరణకు పీఠం కల్పించాలనీ, ఈ కార్యక్రమంవల్ల జాతీయభావ సమైక్యతాసాధనకు దోహదం చేకూరగలదని అకాడమీ నిర్ణయం గైకొన్నది.

గతనెలలో రాష్ట్ర ప్రభుత్వంనుండి అందిన లేఖను పురస్కరించుకొని సీట్ ఉద్యమంపై జేసన్ పాపలేఖన ఆంధ్రీకరణను అకాడమీ చేపట్టింది. ప్రథమదశలో సీట్ మాస్టర్లకు ఉపయుక్తమయ్యే మాతనలపుస్తకాన్ని సిద్ధంచేస్తారు.

వచ్చేనెల 6, 7, 8 తేదీలలో హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్వర్యాన హిందీ సంయుత సదస్సును నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని పలువురు హిందీ రచయితలు, రాష్ట్రేతరులైన ప్రముఖులు కొందరు ఈ సదస్సులో పాల్గొంటారు.

బార్బరాకాజిల్ విదేశయాత్ర

లండన్, జనవరి 5: బ్రిటిష్ వైదేశిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీమతి బార్బరా కాజిల్ నేడు బ్రిటన్‌నుంచి భారత పాకిస్తాన్ లలో పర్యటనకుగాను బయలుదేరారు.

వేటపాలెము పంచాయతీ సమితి - టెండరు నోటీసు

వేటపాలెం పంచాయతీ సమితి యాజమాన్యమున నున్న ప్రాథమిక పాఠశాలలకు రు. 7,000-00 లు క్రయసామానులు (Furniture) తయారుచేయుటకు సీలువేసిన టెండర్లు వేటపాలెం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారికి వారి ఆఫీసులో ది 25-1-65 మధ్యాహ్నం 2 గం.ల వరకు తీసికొనబడును. అదే రోజు మధ్యాహ్నం 3 గం.లకు సదరు టెండర్లు తెరువబడును. టెండరుఫారం వేటపాలెం పంచాయితీ సమితి ఆఫీసునందు ఆఫీసు పనిచేయుకాలములో ది 10-1-65 నుండి ది. 23-1-65 వరకు పొందవచ్చును.

ఈ దిగువ నుదుటారింపబడిన క్రయసామానులు (Furniture) ఎస్టిమేటు మొత్తం రు. 7,000-00లకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వస్తువు పేరు	కావలసిన సంఖ్య	వస్తువు కొలతలు	ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయు కాలము
1. టేబుల్(ఒకసారుగులో) (టేకు క్రతో)	50	3'×2'×2½'	రు. 350/-	10-3-65
2. ఆఫీసు కుర్చీలు(టేకు క్రతో)	100	—		
3. రికార్డు పెట్టెలు (టేకు క్రతో)	25	2'×2'.6"×1'.6"		
4. నల్లబల్లలు (టేకు క్రతో)	75	4'×3'×1"		

ఏ ఒక టెండరు లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము చెప్పకుండానే నిరాకరించు అధికారము వేటపాలెం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి కలదు.

టెండరు పైపనిశిగాను ధరావత్తుగా రు. 350-00లు అక్షరముల మూడు వందల ఏబదిగా పాయలు వేటపాలెం పంచాయతీ సమితి ఫండుకు బాపట్ల సబ్‌ట్రజరీలో కట్టినచలానా జతపర్చవలెను.

చెక్కులుగాని, బ్యాంకు డ్రాఫ్టులుగాని, రొక్కం సొమ్ముగాని ఎట్టి పరిస్థితులలోను అంగీకరింపబడవు.

సదరు పని ది. 10-3-65 లోపుగా పూర్తి చేయవలయును.

(సం) యమ్. సీతారామరెడ్డి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్, వేటపాలెం.



చలిగాలి మీ వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది. ముక్కులోపలి చర్మంలోని వ్యాధి నిరోధకాలన్నీ నీరసించిపోతాయి. సాధారణ జలుబులకు మూలకారణ మవనడే విషక్రిములు నాశికా నిరోధకాలను దాటి ముక్కు లోపలి చర్మాన్ని ప్రకోపింపజేసి శ్లేష్మ ద్రవాన్ని ఎక్కువగా జనింపజేయడంవల్ల ముక్కు ఓడుతూ ఉంటుంది.

వాని మీరు బాధపడవలసిందేనా?

సాధారణ జలుబు లను నివారణ ఇంకా కనిపెట్టలేదు. కనీసం మీరు చేయగలిగిందేమంటే చలిగాలి తగలకు

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ పుష్య శు॥ తదియ 1965 నం॥ జనవరి 6 బుధవారం
బు॥ తదియ ప॥ 10-4; ధనిష్ఠ రా॥ 2-40; వర్జ్యం లేదు.
శు॥ చవితి జనవరి 7 గురువారం
గు॥ చవితి ప॥ 11-58; శతభిషం తె॥ 4-46; వర్జ్యం ప॥ 10-30 ల 12-14 శు॥

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము సరవి ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ పుష్య శు॥ తదియ
బుధవారం

ఇండొనీషియా

సమితినుంచి వైతొలగడానికి ఇండొనీషియా నిశ్చయించుకున్నది. ఇది శాశ్వతంగా వైతొలగడమో, లేక, తాత్కాలికంగా వైతొలగడమో తెలియకుండావుంది. మలేసియాకు భద్రతా మండలిలో సభ్యత్వం ఇచ్చారు గనుక తాను సమితినుంచి నిష్క్రమించ దలచుకున్నట్లు ఇండొనీషియా అంటున్నది; ఇది నిజంగా అర్థంలేని మాట. సమితిలో ఇండొనీషియా సభ్యత్వాన్ని సహించినప్పుడు, భద్రతామండలిలో దాని సభ్యత్వాన్ని సహించలేక పోవడం అంటే అర్థంలేదు. కాబట్టి ఇండొనీషియా ఈ నిర్ణయానికి వేరే కారణాలు ఏమైనా వుండి వుండాలి; లేదా తాత్కాలికమైన ఉద్రేకానికిలోబడి సుకర్నో ఈ నిర్ణయానికి వచ్చి వుండాలి.

అయితే, ఈ నిర్ణయానికి డా॥ సుకర్నో తొందరపడి వచ్చారనడానికి ఆస్కారం కన్పించదు; ఆయన అవిరక్త రాజకీయవేత్త కాదు. ఎత్తులు వేయడంలో కూడా సామాన్యుడు కాదు. అదీగాక ఇండొనీషియాలో కొన్ని పత్రికలు కూడా జకార్తా చేసుకున్న ఈ నిర్ణయానికి ఈ ఒక్క కారణమే గాక ఇంకా లోతైన ఇతర కారణాలు కూడా వున్నాయని అంటున్నాయి.

ఆ లోతైన కారణాలు ఏమై వుంటాయి? మలేసియాను నాశనం చేయడానికిడా॥సుకర్నో ఒక గడువు పెట్టుకున్నారు. ఆ గడువు 1965 జనవరి 1 తో తీరిపోయింది. కాని అనుకున్న పని మాత్రం నెరవేరలేదు. ఇప్పుడు సమితిలో వుండి దురాక్రమణలకు దిగేకంటే, సమితినుంచి బయటికివచ్చి దురాక్రమణ సాగిస్తే అప్పుడు ఒక్క సమితేగాక తక్కిన రాజ్యాలు కూడా ఇరుకునపడి ఆగ్నేయాసియాలో యుద్ధజ్వాలలు వ్యాపించకుండా తనను నంత్రణ్ఫి పరచడానికి పూనుకోవచ్చునని డా॥ సుకర్నో భావించి వుంటారు.

ఇక్కడ ఇంకో విషయం కూడా వుంది; అది డచ్చి న్యూగినీకి సంబంధించినది. ఆ ప్రాంతాన్ని సమితి ఇండొనీషియా పరం చేసినప్పుడు అక్కడి ప్రజల అభిమతాన్ని 1969 లో జనవాక్యంద్వారా తేల్చాలని షరతు పెట్టింది. ఇండొనీషియా సమితిలోవుంటే ఈపని చేయకతప్పదు.

డా. సుకర్నోకు సమితికి పోటీగా వేరే వ్యవస్థను "కొత్తగా పైకివస్తున్న రాజ్యాలతో" నిర్మించాలనివుంది. కాని దాన్ని ఆయన ఒక ప్రాంతీయ వ్యవస్థగానే ఆలోచిస్తున్నారు గాని, సమితికి ప్రత్యామ్నాయంగా ఆలోచించడం లేదనేవాళ్లు కూడా వున్నారు. ఏమైనా ఇండొనీషియన్‌లకు సమితి స్వరూపము, పద్ధతి రుచించడంలేదని పరేదమవుతున్నది. సమితి "అభివృద్ధి నిరోధక"మైన పంథాను అనుసరిస్తున్నట్లు ఇండొనీషియా భావిస్తున్నది. ఇట్టి అభిప్రాయాలను విషయం తెలిసిన ఇండొనీషియా పత్రికలు వ్యక్తం చేస్తున్నాయి. దీన్నిబట్టి ఆలోచిస్తే ఇండొనీషియా నిష్క్రమణ నిర్ణయం వెనుక చైనా ఆడుతున్న నాటకం ఎంతవరకు వున్నదనే ప్రశ్నకు అవకాశంవుంది.

చైనాకు, ఇండొనీషియాకు ఆగ్నేయాసియాలో శాంతి నెలకొనడంకాని, ఆ ప్రాంతం ఉద్రేకాలు తగ్గి మసగ్గడంకాని ఇష్టంలేదు. ఈ రెండు దేశాలు అనుసరిస్తున్న విధానాలలో ఈ విషయం స్పష్టంగా వ్యక్తం అవుతున్నది. అయితే రెండు దేశాలు ఈ ప్రాంతంలో వ్యవహరిస్తున్న పద్ధతిలో లేడా వుంది. వియత్నాం, లావోస్ మొదలైనచోట్ల చైనా వరోక్ష పాత్ర నిర్వహిస్తున్నది; మలేసియా విషయంలో ఇండొనీషియా ప్రత్యక్ష సంఘర్షణను తలపెడుతున్నది.

అయితే, ఇక్కడ ఇండొనీషియా ఒక విషయం గ్రహించాలి. మలేసియాకు అసలు అస్తిత్వమే లేదని వాదించడం వల్ల ఏగతిమాత్రము పని జరగదు. ఒక్క ఇండొనీషియా కాదన్నంతి మాత్రంచేత మలేసియా ప్రపంచంలోంచి అంతరించిపోదు; అది అక్కడే నిల్చివుంటుంది. దాని నిరాకరణకు అవకారము, ప్రమాదము జరగకుండామూచే శక్తులు కూడా ప్రపంచంలోవున్నాయి. మలేసియా ఒంటరి దేశంకాదు. ఈ విషయాన్ని జకార్తా గుర్తించాలి. అంతేగాక ఇంతవరకు జరిపిన పనిని కూడా జకార్తాలో పరిశీలించుకోవాలి. తాను మలేసియా మీదకు గెరిల్లాలను పంపినందువల్ల ఏమైంది? ఏమీ కాలేదు. అల్లాగే ముందుకూడా ఏమీ కాదు; కాని డా॥ సుకర్నో అనవసరమైన హంగామా చేస్తే మాత్రం తీవ్రమైన ప్రతీకార చర్యలకు గురికావలసివుంటుంది. అంటే పెద్దఎత్తు యుద్ధానికి సిద్ధం కావలసివుంటుంది. తన దేశంలో చెల్లుతున్న రాజకీయ పరిస్థితిలో, ఆర్థికపరిస్థితిలో ఇది ఇండొనీషియాకు ఎంతవరకు క్షేమమో డా॥ సుకర్నో ఆలోచించుకోవాలి. ఆలోచించుకొని తన ఈ ఉపసంహరణ నిర్ణయాన్ని వునఃపరిశీలించుకోవాలి. ఈ ఆలోచనవల్ల ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో ఏర్పడగల విపరీత వైమనస్యాన్ని కూడా ఆయన గమనించాలి. రష్యా అండతో కట్టుకున్న సైన్యం వున్నదిగదా అని ఇటువంటి వ్యవహారాలలో అహంకారంతో వ్యవహరించి లాభం లేదు.

ఒక కంపెనీ సైన్యం నాశనం
ద. వియత్నాంలో వీట్‌కాంగ్ చర్య

బిన్‌గియా, జనవరి 5: వీట్‌కాంగ్ గెరిల్లాలు నిన్న ఒక రేంజర్ కంపెనీ (సైన్య విభాగం) మాటువేసి చంపివేశారు. ఆ కంపెనీ పూర్తిగా వారిచేతికి చిక్కినట్లు తెలియవస్తున్నది.

సింహావలోకనం

విదేశాంగశాఖలో "కులకలహం" -2

* శ్రీ ఇంద్ర మల్ హోత్రా *

విదేశాంగ ప్రచారాన్ని విదేశాంగ మంత్రిత్వశాఖకు అప్పగించాలని 1948లో కేంద్ర మంత్రి మండలి నిశ్చయించింది. ఆ నిర్ణయం జరిగినప్పుడు కొన్ని ఏర్పాట్లు జరిగాయి. ప్రభుత్వం వారి ప్రచార కృషిని సమీక్షిస్తూ ఉండేందుకు, అటు విదేశాంగ శాఖ కార్యదర్శి, ఇటు సమాచార ప్రచార శాఖ కార్యదర్శి శ్రీ పతి రెండు నెలలకు ఒక సారి కలుసుకొని, ఈ వ్యవహారాన్ని పంచుకొని పరచి, నడిపిస్తూ ఉండటాన్ని గురించి ఆలోచించుకుంటూ ఉండాలని ఒక పద్ధతి పెట్టారు. ఇట్లా వరు కొంత కాలం కలుసుకున్నారు. 1956 దాకా అట్లా జరిగింది. ఆ తరువాత వారిద్దరూ తరిగి కలుసుకోలేదు. అంతకు ముందు కూడా, ఈ సమావేశాలు, అంతంత మాత్రంగానే జరుగుతూ వచ్చాయి. 1956కు ముందు, జరిగిన సమావేశం, మీరి మధ్య 1953లో జరిగింది. ఈ విధంగా మంత్రి మండలి చేసిన ఏర్పాట్లను అధికారులు భంగం చేస్తూ ఉంటే అది ఎట్లా సాధ్యం అయిందో ఎవరూ చెప్పలేరు. ఇది ఎవరికీ తెలియదు, ఎవరికీ పట్టదు.

పోతే, విదేశాంగ శాఖలో పనిచేస్తున్న వార్తోద్యోగులను, సమాచార ప్రచార శాఖ క్రింద పనిచేస్తున్న సమాచార ఉద్యోగులకు పరస్పరం మార్చాలంటూ సమాచార శాఖ చేసిన సూచనలో అర్థం ఏ మాత్రం కనిపించటం లేదు. సైగా అటువంటి పని చేయటం కొంత వరకు ప్రమాద భూయిష్ఠం వంటి మార్పులు, సర్వే సర్వత్రా, మంచివిగా కనిపించవచ్చు. కాని ఇవి చెరుపు చేసే సందర్భాలు, పరిస్థితులు కొన్ని ఉంటాయి. ముఖ్యంగా, భారత ప్రభుత్వం పెట్టుకున్న పద్ధతిలో, ఇటువంటి అనవసరపు ప్రమేయం, ఏ మాత్రం తటస్థ పడ్డా అది ఘోర పరిణామాలకు దారితీస్తుంది.

విదేశాంగ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులను, అదే శాఖలో ప్రచారపు పనులకోసం తీసుకోబడి ప్రత్యేక భాగంగా ఏర్పాటు చేయబడిన ఐ. ఎస్. ఐ. సిబ్బందికి, మధ్య నడిచే తగాదా, చూడాలే గాని, చెప్పితే నమ్మకం కుదరదు.

విదేశాంగ ప్రచార వ్యవహారాలలో ఇదొక 'కుల కలహం' లాగా కొనసాగుతోంది. దాని ప్రతిష్ఠ అంతకూ ఇదే కారణం: దానికి పట్టిన పెద్ద జబ్బు ఇది. ఈ రెండూ సిబ్బంది విభాగాలను ఏకీకరణం చేయటానికి కృషి జరుగుతున్నప్పుడు గూడా ఈ తగాదా, ఇట్లా నడుస్తున్నది. కొంత మంది ఐ. ఎస్. ఐ. జడ్జి సర్లను ఐ. ఎ. ఎస్. సర్వీసులోకి తీసుకోవటం జరుగుతోంది. అయితే, దీని వలన, రాబోటి నడక కంటె కూడా హీనంగా ఉంది. ఐ. ఎస్. ఐ.లో ఉన్న పెద్ద "పోస్టులు" వాటి తక్కువ. అందువల్ల ఈ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులు చాలా మందికి పైకి పోడు ఉద్యోగాలేవీ కనిపించటం లేదు. వారిలో అసంతృప్తి బుసలు కొడుతోంది. ఇట్లా ఉండటం, మంచిదా కాదా. అంటే అది వేరే ప్రశ్న. వేరే విషయం. ఆ అసంతృప్తి ఉంది, అందు మూలంగా విదేశాంగ శాఖ ప్రచార యంత్రాంగ గల సర్వసూత్రాలు ప్రతికూలతతో ఉంది— అన్నదే ఇక్కడ ప్రధాన విషయం. ఇప్పుడు ఇందులోకి జరుగుతున్నంచి ఇంకో సబబు సిబ్బందిని తెచ్చి ప్రవేశపెడితే అప్పుడు ఈ "కుల కలహం" తీవ్రం పోసిన అన్ని బాగా భగ్నమంటూ మంటలు రేగుతుంది. జాగ్రత్తగా, కట్టుదిట్టంగా, వ్యవహారం జరిపితే ఈ సమస్యనైనా తేల్చవచ్చు కాని, ఇంతకంటె తేల్చరానివి, ఘోరమైనవి —అయిన విషయాలు, ఈ శాఖలో చాలా జరుగుతున్నాయి.

విదేశాలలో మన రాయబారి కార్యాలయాలు ఉన్నాయి. అక్కడ కొన్ని ముఖ్యమైన ఇటువంటి కార్యాలయాల్లో రాజకీయ సంబంధమైన ఉద్యోగులను, ప్రచార విభాగం తాలూకు ఉద్యోగులకు జరిగే పోరాటం వంగతి చూస్తే అదంతా తంపంపులు తెచ్చే ఒక పెద్ద కథగా కనిపిస్తుంది. ఈ రెండు వర్గాలు వారూ ఎవరికి వారుగా ఉంటారు. ఒకరితో ఒకరు మాట్లాడుకోరు. ఈ పరిస్థితి ఇట్లా ఉండటంటే ఏమనాలో అర్థం కాకుండా ఉంటుంది. ఆ రాయబారి కార్యాలయంలో అధికారి అయిన వాడు, ఏ కాస్త మాత్రపు బాధ్యతతో వ్యవహరించిన, ఇవి ఇట్లా జరుగుతుందని అనుకోటానికి ఆస్కారం కనిపించదు.

పీటన్నింటికీ మించి ఇంకో విషయం ఉంది. అది చాలా ముఖ్యమైనది. మనం సరుకు అమ్మకానికి పుస్తామూ. అమ్మేందుకు మనుష్యుల్ని పెట్టాము. మంచి మనుష్యులను గూడా పెట్టాము. సరుకు ఉంటే గదా— వారు అమ్మేది. అమ్మటానికి ఏదో ఒకటి ఉండాలి. ఇప్పుడు విదేశాల్లో పని చేయటానికి మనం పంపించినవార్తోద్యోగుల్లో మంచివాళ్లూ ఉన్నారు. చెడ్డవాళ్లూ ఉన్నారు. అంటే లెస్సా బాగా అంక్షలూ పెడ్డటం వల్ల, అక్కడ సరుకు అమ్మటంలో నస్సుమాట. అయితే గూడా అంక్షలు విధించకతప్పలేదు. ఇక వాతెమన్నా అమ్మాలి కదా! అదే కనిపించదు. అందువల్ల ఏమి అమ్ముతాలు. అన్న ప్రశ్న వస్తుంది. ప్రచారం అనేది విధానం కాదు. విధానం స్థానంలో, ప్రచారాన్ని అమర్చలేము. ఎట్లాగంటే వస్తువు ఉంది. అమ్మవస్తువును పెట్లంగా కట్టే సామాగ్రులు ఉన్నాము. ఆ సామాగ్రులు, వస్తువు ఎప్పుడూ కాలేదు. వస్తువు వస్తువే! పెట్లను సామాగ్రులు పెట్టవు సామాగ్రులే. పోతే మన వార్తోద్యోగులు, ఏమి చేయగలరు, ఏమి చేయలేరు, అన్న విషయాలను అట్లా ఉంచినా, చైనా దండయాత్ర జరిగినప్పుడు మనం చేసిన నని, చేసిన దానికంటే, ఇంకా కొంత బాగా ఉండే ఉన్న పక్షంలో, విదేశాల్లో భారత దేశం యొక్క ప్రతిబింబం, ఇప్పుడు తిని ఉన్నంత కొద్దిగా తిని ఉండేది కాదు. దేశంలో ఆర్థికంగా, పెద్ద అభివృద్ధిని సాధించి, ఉన్నట్లయితే విదేశాలలో ప్రచారం కోసం మనం నియమించిన ఉద్యోగులు, వట్టి అసమర్థులైనా, ఆ అభివృద్ధి దాగదు. గుర్తింపు పడుతుంది.

మనము సాగిస్తున్న విదేశాంగ ప్రచారాన్ని ఇప్పటికంటె బాగా ఎడిపించటానికి వీళ్లు లేవని అనటం లేదు. ఇప్పుడు మనకు ఉన్న తాహతులోనే, ఆ పని చేసుకోవచ్చు. అయితే ఇందుకు ఒక పని జరగటం అవసరం. తగిన ఉద్యోగాల్లో తగిన మనుష్యులను వేయాలి. అక్కడ ఆ ఉద్యోగులు పని చేసేందుకు తగిన పరిస్థితులను కల్పించాలి. రాయబారులను ఎంచుకోవటంలోనే తగినంత శ్రద్ధ చూపించని మన ప్రభుత్వం, ఇటువంటి ఉద్యోగులను నియమించటం విషయంలో అవసరమైన జాగ్రత్తను ప్రదర్శించ గలదని అనుకోవటం ఇసుకలో తైలాన్ని తీయవచ్చునని అనుకోవటం లాగా ఉంటుంది.

మన పరిపాలనలో ఇంకో పెద్ద ప్రతిబంధకం ఉంది. అది పెద్ద గుదిబండ లాంటిది. ప్రతి ఒక్క శాఖను ప్రతి ఒక్క గుదిబండ చుట్టూన ఉంది. ఒక ఉద్యోగి ఉన్నప్పుడు అతని సామర్థ్యాన్ని ఎంచటానికి తగిన పద్ధతి ఏమీలేదు. ఒక పని అప్పగించినప్పుడు, ఆ ఉద్యోగి, ఆ పనిని చేశాడా! లేదా! అన్న దానిని బట్టి, ఆ ఉద్యోగి సామర్థ్యాన్ని నిర్ణయించ వలసి ఉంటుంది. ఇవి ఏ శాఖలోనూ ఇట్లా జరగదు. ఎన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నాడన్న దానిని బట్టే అన్ని నిర్ణయాలు జరుగుతూ ఉంటాయి.

మంచి తెలివి తేటలకు, సమర్థతకు, గౌరవము, ప్రతిఫలము, లభించటం లేదు. ఎప్పుడో నూటికి, కోటికి ఒకసారి ఇటువంటి మంచి పని జరగవచ్చు. అ దిపెద్ద విషయం కాదు పోతే అసమర్థుణ్ణి, పని చేయలేనివాణ్ణి, శిక్షించటం అనేది, ప్రభుత్వ శాఖల్లో కలలో మాద్దామన్నా కనిపించదు. ఇట్లా ఒక విపరీత స్థితి, ఈ శాఖల్లో గుదిబండ లాగా పెద్దప్రతిబంధకమై పేర్కుడిపోయి ఉంది.

క్రిందటిసారి కాశ్మీర్వెళ్తే ప్రధానుల సమావేశం జరిగినప్పుడు, అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, వార్తా కార్యదర్శి కాశ్మీర్ విషయమైన ప్రచార సందర్భంలో గొప్పగా చేశాడూ — అంటే అతను మన మనిషి కంటె సమర్థుడని గాని, లేక గొప్పగా పని చేశాడని గాని అర్థం కాదు. ఈ కారణాల వల్ల అది అట్లా జరగలేదు. విదేశాల్లో పని చేస్తున్న భారత వార్తోద్యోగులను చాలా మంది ఈ రచయిత ఎరుగుదు. వారు ఆ పాకిస్తాని ఉద్యోగికన్న గూడా చాలా సమర్థులు. అయితే మన వాళ్లు ఎందుకు తీసి కట్టు అయినారు అంటే— అందుకు కారణాలున్నాయి.

పాకిస్తాన్ విదేశాంగశాఖ తన క్రింది ఉద్యోగులలో సమర్థతను మన్నిస్తుంది. వారి స్వాతంత్ర్యాన్ని బలించేటట్లు పనిచేయ నిస్తుంది. కొంచెంగా ఘాటుగా విజృంభించిన వూరుకుంటుంది. కాని ఢిల్లీలో ఇటువంటి గుణాలన్నీ దోషాలు క్రింద లెక్క చాలకాలంగా అట్లాగే లెక్క కట్టబడుతూ వస్తున్నాయి.

ఈ విదేశాంగ ప్రచారానికి, ఢిల్లీలో విదేశీ విలేఖరులను గూర్చిన వ్యవహారానికి సన్నిహిత సంబంధం ఉంది. మన వార్తోద్యోగులు, ఆయా దేశాల్లో ఉండి, ఎంత గొప్పగా పని చేసినా ఆ పని ఢిల్లీలో ఉండి, విదేశీ విలేఖరులు వంపిస్తున్న వార్తల వల్ల కలిగే పరిణామం ముందు, ఎప్పుడూ తీసి కట్టుగానే ఉంటుంది. ఢిల్లీలో విదేశీ విలేఖరులకు ఎటువంటి ఇబ్బందులూ లేవు. ఈ విషయాన్ని ఈ విలేఖరులే ప్రముఖులలా అంగీకరిస్తున్నారు. ఒక్క పాకిస్తాన్ విలేఖరులు తప్ప, తక్కిన అన్ని దేశాల విలేఖరులు నిర్బంధంగా సంచరించవచ్చు. పాకిస్తాన్ విలేఖరుల మీద గూడా, ఈ నిర్బంధం పడక పోయేదే కాని, పాకిస్తాన్ ప్రభుత్వం, అక్కడి భారత దేశపు విలేఖరులకు ఎటువంటి ఇబ్బందులూ లేవు.

ఆయా విదేశీ విలేఖరులు వంపించే వార్తలను అటంక పరచటం, పరిశీలన చేయటం, మొదలైన పనికిమాలిన పనులు గూడా ఢిల్లీలో జరగవు. పాకిస్తాన్ విలేఖరులకు గూడా ఈ సౌకర్యం ఉంది. ఇది ఇట్లా ఉండటం సబబు గూడాను.

అయితే, భారతదేశం చూపిస్తున్న ఈ మర్యాదను, కల్పిస్తున్న ఈ వెసులుబాటును, కొందరు దుర్వినియోగం చేస్తున్నారన్న భావం, అధికారుల్లో ఉంది. ఈ విదేశీ విలేఖరులు, వంపించే వార్తల్లో ఈ విదేశీ విలేఖరులు, వంపించే వార్తల్లో భారత దేశాన్ని గురించి చెడ్డగా ఉండటం గూడా తరచు జరుగుతూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో యదార్థ విషయాలనే ఈ విలేఖరులు, తప్పిలు చేసి వార్తలు పంపిస్తున్నారన్న ఫిర్యాదులు గూడా ఉన్నాయి. ఇక వ్యాఖ్యానం విషయంలో ఈ విలేఖరులు భారత దేశం పట్ల ఏదో అయిష్టాలు పెట్టుకొని వ్యవహరిస్తున్నట్లు ఉంటుంది. తూర్పు పాకిస్తాన్‌లోనూ సంత కలహాలు జరిగాయి భారతదేశంలోనూ జరిగాయి. ఈ రెండు సంఘటనలను గురించి పంపించిన వార్తలను మాస్తే ఈ విలేఖరుల వ్యవహారాలు, వదత, కొన్ని కొన్ని పరిస్థితులలో ఎట్లా ఉండేదీ విదితం అవుతుంది. ఇటీవల ఈ విదేశీ విలేఖరులను గురించి ఇంకో మాట గూడా వినవస్తున్నది. ఈ విలేఖరులు, ఒక్క పాకిస్తాన్ పట్లనే పక్షపాతం వహించి వ్యవహరించటం లేదు. భారతదేశంలో పరిస్తే ఈ విలేఖరులను, ఇండోనీషియా, చైనా, మొదలైన దేశాల పట్లనే పక్షపాతం కొంత ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది. అలోనాక భారత దేశం మీద ఒకటో, ఆరో, విషయాల్ని వివరటానికి అవకాశం వారికి లేదాలు— ఈ విదేశీ విలేఖరులంతో ఎవరూ వలని పెట్టటం లేదు.

విదేశీ విలేఖరుల స్వాతంత్ర్యాన్ని అరికట్టటానికి భారతదేశం, ఎటువంటి పనీ చేయకుండా ఇంతవరకు, అసలు తాను అసలు ఇంచుకుంటూ వ్యవహరించుకుంటూ వస్తున్నది. ఈ విలేఖరులంతో పరీ ఎవరైనా ఘోరంగా వ్యవహరిస్తే వారికి మర్యాదగా చెప్పి చూడటానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ పనిని పి. ఐ. బి. ప్రధానోద్యోగి చేస్తూ ఉంటారు. ఈయన ప్రభుత్వానికి సలహాదారుడు కూడ కనుక, ఆయనే ఈ పని చేస్తారు. నిజానికి ఈ విదేశీ విలేఖరుల వ్యవహారాన్ని చూడవలసింది విదేశాంగ ప్రచార విభాగం, దాని ఇది ఇప్పుడట్లా జరుగుతోంది.

విదేశీ విలేఖరుల విషయంలో, వారి స్వాతంత్ర్యాన్ని అరికట్టే ఆలోచన, ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదని చెప్పవచ్చు. కొంత మంది ఈ విలేఖరులు వంపించే వార్తలు చూచి తొందర పడుతున్న ప్రభుత్వం మాత్రం, తన పద్ధతాన్ని మార్చుకునేపద్ధతి లేదు. ఇందుకు ప్రభుత్వాన్ని విధిగా, కొట్టగా దెబ్బకొనవలసి ఉంటుంది.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

ఒరిస్సా నాయకులపై నివేదిక సమర్పణ
—త్వరలో ప్రధాని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5: ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిత్రా, శ్రీ బి. పట్నాయక్ లతోసహా కొంతమంది ఒరిస్సా కాంగ్రెసు నాయకులపై వచ్చిన ఆరోపణలపై మంత్రివర్గం తాలూకుసంఘం మొన్న ప్రధానికి ఒక నివేదికను అందజేసింది. ఈ నివేదికవిషయమై ప్రధాని నిన్న తమ మంత్రివర్గంలోని సహచరుల సలహాలను తీసుకున్నారు.

ఇప్పుడు శ్రీ శాస్త్రి ఒక నిర్ణయం తీసుకుంటారని దానిని కొద్ది రోజులలో బహుశా దుర్గాపూర్ కాంగ్రెసు సభల అనంతరం ప్రకటిస్తారని తెలుస్తున్నది.

సంఘం నివేదికలో బీహారు ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహేపై ప్రతిపక్షాలు చేసిన ఆరోపణల విషయం కూడా ఉన్నది.

సంఘం చేసిన దర్యాప్తువల్ల శ్రీ సాహేపై వచ్చిన ఆరోపణలలో నిజంఉన్నట్టు నిర్ధారింపబడలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఒరిస్సా నాయకుల విషయంలో శ్రీ పట్నాయక్, శ్రీ మిత్రాలు 'పరిపాలన విషయంలో అనౌచిత్యాన్ని' ప్రదర్శించిన ఆరోపణను సంఘం బలపరిచినట్టు తెలుస్తున్నది.

బీహారు, ఒరిస్సా నాయకులపై రాష్ట్రపతికి ఆరోపణలు చేయబడినందున (ప్రధాని దర్యాప్తు, వర్యపసానాన్ని ఆయనకు తెలియచేస్తారు.

శ్రీ మిత్రా వ్యాఖ్య

పదేవ్, (ఒరిస్సా) జనవరి 4: ముఖ్యమంత్రిత్వం, మంత్రిపదవులు పితార్జితమై వారసత్వం రీత్యా సంక్రమించిన ఆస్తిగా పరిగణించు కొందరు తమ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ప్రచారోద్యమం జరుపుతున్నారని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా నిన్న ఇక్కడ విమర్శించారు.

కొందరు నాయకులు ముఖ్యమంత్రులుగాను లేక మంత్రులుగాను కొనసాగడం సాధ్యపడక పదవులను కోల్పోయి, ఇతరులను, రాష్ట్రాన్ని కూడా కూలదోయాలని యత్నిస్తున్నారని, "ఈ పదవులు తండ్రులు తాతలను దాటి సంక్రమించిన సొత్తు అని, యావజ్జీవితం ఆ పదవులలోనే తాము కొనసాగలన్నది లలాటలిఖితమని వారు భావిస్తున్నారు" అని మిత్రా అన్నారు.

లేఖలు

సర్వీస్‌కమీషన్ పరీక్షలు

అర్యా!

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను వారు ప్రతి సంవత్సరము, రకరకముల ఉద్యోగములకు పరీక్షలు జరిపిన పిదపు కొరకు పోటీపరీక్షలు జరుపుచున్నారు. ఈ ఈ పోటీపరీక్షల నిర్వహణలో చాలా దారుణమైన లోపములున్నవి. ఈ పరీక్షల నిర్వహణ కార్యక్రమమంతయు నడుపుటకు రాష్ట్ర పరిపాలనాశాఖలోని ఒక గజెటెడ్ ఆఫీసరుకు ఇచ్చుచున్నారు. అట్టి ఉద్యోగి, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు, పబ్లిక్ వర్కుస్ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు మొదలగు రాష్ట్ర ప్రభుత్వపు ఆఫీసులలోని గుమస్తాల సహాయముతో ఈ పోటీ పరీక్షలు నిర్వహించుచున్నారు. విద్యా విషయములో వేడు దిగజారుచున్న ప్రమాణములు చదువుపట్ల విద్యార్థుల అలక్ష్యము వేడు సర్వవిదితమైనవి. కొంతమంది విద్యార్థులలో, కష్టపడి చదవకుండగనే, పరీక్షలలో అపీలు చేసి ఉత్తీర్ణులుకావాలనే ఆకాంక్ష బయలు దేరింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషనువారు నిర్వహిస్తున్న ప్రతి పోటీ పరీక్షలోను కాపీచేసే విధానాన్ని అభ్యర్థులు చాలామంది అవలంభిస్తున్నారు. ఈ విధముగ కాపీ చేయుట నిర్భయంగా జరిగినందుకు, గతములో పరీక్షాకేంద్రములగు నున్న గుంటూరు కేంద్రమును రద్దు పరిచినారు. రాజమండ్రి, నెల్లూరు, పరకంగల్లు మొదలగు కేంద్రములలో కూడ ఈ అవినీతికరమైన పద్ధతి బాహాటముగ సాగుచున్నది. ఈ లక్షణమైన తప్పుడు మార్గములద్వారా పరీక్షలలో ఉత్తీర్ణులై ఉద్యోగములను సంపాదించు అభ్యర్థుల వలన దేశము ఎలా బాగుపడుతుందో మనము వూహించుకో వచ్చు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషను వారు, ఆంధ్ర ప్రభుత్వమువారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలయునని నా ప్రార్థన. ఈ విషయములో నా దొక చిన్న సలహా. పరీక్షల నిర్వహణబాధ్యతను, పరిపాలనా శాఖలను నిర్వహించుచున్న ఉద్యోగులకు పట్టులుటకు బదులు, కాలేజి లెక్చరర్లకు కాని, హైస్కూలులోని ఉపాధ్యాయులకు గాని అప్పగించిన బాగుండును. కావాలంటే, పబ్లిక్ సర్వీసు కమిషను వారు, ఒక లిస్టింటు సెక్రటరీని గాని, మరొక బాధ్యతాయుతమైన ఉద్యోగిని గాని పరిశీలకునిగా పంపించి, ప్రతి కేంద్రములోను, వ్యాయసంగత పరీక్షలు జరిపించుట మంచిది. 1964 సంవత్సరములో ప్రకటింపబడిన గ్రూప్ 1, గ్రూప్ 2 ఎ, పోటీ పరీక్షలను పబ్లిక్ సర్వీస్ కమిషనువారు ఏ విధముగ పడిపిస్తారో వేచి చూడవలసి యున్నది.

(నెల్లూరు) వి. నారాయణరావు.

* * *

షెడ్యూల్డుకులాల అభివృద్ధి: లోపాలు

అర్యా, షెడ్యూల్డుకులాల ఆర్థికసాంఘిక విద్యారంగాలలో అభివృద్ధికి తీసుకరావడానికి భారత ప్రభుత్వము చేస్తున్న కృషి యిటీవల ఇమిషనరు యిచ్చిన నివేదికలో తెలపడమైనది. ఇంకను అనేక రాష్ట్రాలలో హరిజనులకు పంచాయితీలలో స్థానాలు కల్పించబడలేదన్నారు. నిర్బంధకూలీ విధానాలు బలికావడం జరుగుతున్నదనడంలో పూజ్యబాపూజీ ఆశించిన కనీస కలలు గంగపాలై జనవేస్తాయి. ప్రభుత్వము కేటాయించుచున్న గ్రాంటులు సద్వినియోగ పరచక పోవడం జరుగుతున్నది. నివాసస్థలాలు, గృహనిర్మాణ పథకాలు, బంజరు భూముల పంపకంలో బాధ్యాలు జరగడం ఉద్యోగావకాశములో కల్పించిన రిజర్వేషను, ఎమోషన్లు సక్రమంగా అమలుపరచక పోవడంచేత ఆశించినంతమార్పు రాలేదనడం నిజమే.

అస్పృశ్యతా నివారణ శాసనం శాసనంగానే నిలచిపోయినది. గాని ఆచరణలో మార్పు లేదు. ఈ రాటికి హరిజనులు మోచేతులలో పీట్లు అరుగుచున్నారు. దేవాలయాలలో కట్నుదిట్టాలు, ప్రవేశ నిరాకరణ, టీ షాపులలో ప్రత్యేక గ్లాసులు పెట్టడంలాంటి విధానాలు పోలేదు. కమీషనరు నివేదిక ప్రకారం పంచాయితీలలో షెడ్యూల్డు కులాలకు కల్పించిన స్థానాలున్నచోట్ల వీరిలో మార్పు రాకున్న యిక బొత్తిగా స్థానాలు కేటాయించని రాష్ట్రాలలో షెడ్యూల్డు కులాలవారి పరిస్థితి లేలా వుంటాయో వూహించ శక్యం కాదు. గత పదిహేడు సంవత్సరముల పాలనలో జరిగిన మార్పేమి? అని ఎవరికైనా అనిపిస్తుంది.

ఇటువంటి పరిస్థితులలో భారత రాజ్యాంగముద్వారా కల్పించిన ప్రత్యేక సౌకర్యములు మరో పదేండ్లుపాటు కల్పించడానికి ప్రభుత్వం నిర్మాణాత్మకమైన, ఆచరణీయమైన కృషి చేయాలని అభ్యర్థిస్తున్నాను.

పి. వి. సిద్ధయ్యమూర్తి
(తిరుపతి)

* * *

టీచర్లకు ప్రాతినిధ్యం

అర్యా, నేడు ప్రాథమిక విద్యారంగం పంచాయితీ సమితుల యాజమాన్యంక్రింద నడుపబడుచున్నది. దేశంలో నిరక్షరాస్యతను తొలగించుటకై అనేకరకాల పథకాలను రూపొందించు చున్నారు. కాని ప్రాథమిక విద్యారంగంలో సమీప మార్పురాలేదు కలుగక పోవడ మటుంచి విద్యార్థులు ఎన్నోరెట్లు వెనుకకంజ వేయుచున్నది. అందుకు కారణం పాఠకవర్గంలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం లేకపోవడమే: అందువలన పాఠశాలలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవసరమైన వసతును, బోధనోపకరణములు సమకూర్చుటలోను, టీచర్ల నైతిక విలువను గౌరవ స్థితిలో నడపుటలోను పరిష్కారం పరిపాలన లేక అనేక అవకతవకలు జరుగుచున్నవి. పంచాయితీరాజ్ మంత్రి యీ విషయంలో శ్రద్ధవహించి సమితి స

జకార్తా నిర్ణయం దృష్ట్యా మలేసియా చర్యలు

యుద్ధ సన్నద్ధత: తుంకు ప్రకటన

కౌలాలంపూర్, జనవరి 4:

సమితినుంచి నిష్క్రమించడానికి ఇండొనీషియా తు కున్న నిర్ణయందృష్ట్యా మలేసియా కొన్ని అత్యవసర చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహ్మాన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ చర్యలు ఏమిటో వివరిస్తూ, ఇండొనేసియా మలేసియాలమధ్య పెద్దఎత్తున దండయాత్రచేస్తే సమితిసహాయం కోసం అభ్యర్థిస్తామనీ, ఇండొనేసియాపై ప్రతీకారానికి సన్నాహాలు చేసుకోవడం మొదలైనవి వున్నాయని టుంకు చెప్పారు.

మలేషియా సెంట్రల్ మంత్రిమండలి ప్రత్యేక సమావేశం అనంతరం అత్యవసరచర్యలకు సంబంధించి ఒక ప్రకటన జారీచేయబడింది.

ప్రస్తుత పరిస్థితిని మలేసియా మిత్రరాజ్యాలు సమీక్షచేయాలనీ, అవసరమైతే సహాయం చేసేందుకు అదనంగా బలాలను సమకూర్చాలనికూడా మలేసియా కోరుతున్నట్లు ఈ ప్రకటనలో తెలియజేయబడింది.

నిర్బంధపైనికి సమీకరణంద్వారా తన బలాలను అభివృద్ధి పరచుకోవడానికి విస్తరించడానికికూడా మలేషియ నిశ్చయించు కున్నట్లు గూడా ఇందులోవుంది.

ఆల్‌ఫ్రెడ్ కెనెత్ రాబర్ట్స్, గాడ్‌ఫ్రే కాస్సే అనే ఇద్దరూ కొడక్ కంపెనికి చెందినవారు. తమ కంపెనీ వ్యవహారాలకు సంబంధించి న కొన్ని పనులు చేయడానికి లండన్‌లో అక్రమంగా కొంత డబ్బును స్వీకరించారు. అందువల్ల వారిపై 1906 అవినీతి నిరోధచట్టం సెక్షన్ 1 నుల్లంఘించిన నేరం మోసిగా ఉదయులు గత నెల 31 న లండన్‌లోని బాస్టీట్ కోర్టుకు హాజరైనారు.

బోనస్ బిల్లుపై తేడాలు

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4: బోనస్సు బిల్లు ముసాయిదాను చర్చించేయుకు నిన్ననిక్కడ జరిగిన త్రిపక్ష ఉపసంఘం సమావేశంలో మాదానం ఏమీ కుదరకపోవటానికి యాజమాన్య వర్గ పదినిధులు 'తాబట్టిన కుందేటికి మూడేకాళ్లు' అనే వైఖరి వహించటమే కారణమని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ప్రధాన కార్యదర్శి జి. రామానుజం అన్నారు.

కనీస బోనస్సు, ప్రస్తుతపు పొక్కుల రక్షణ, కంపెనీల బాలెన్స్ షీటులను పరిశీలించేందుకు కార్మికులకు అవకాశం ఇవ్వటం— ఈ మూడింటి విషయంలోనూ యాజమాన్య వర్గ ప్రతినిధులు వెనుకటి ధోరణిని ఎంత మాత్రం మార్చుకోలేదట. అందుచేత యాజమాన్యవర్గమూ, కార్మికవర్గమూ ఈ నెల 20 లోగా వారి వారి సూచనలను ప్రభుత్వానికి సంపాలనీ, ప్రభుత్వం వాటిని పరిశీలించి బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకు వెళ్ళవచ్చునని అంగీకరించబడిందట.

కార్పొరేషన్ నిధుల జప్తు

అమ్మకంపన్ను బకాయిల వసూలుకై చర్య

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4: హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఖాతాలోని రెండు లక్షల రూపాయలకు వాణిజ్య సంకేత శాఖ అధికారులు స్వాధీనపరచుకున్నట్లుగా హైదరాబాద్ స్టేట్ బ్యాంకు వారు నగర కార్పొరేషన్‌కు తెలియపరచారు.

కార్పొరేషన్ నిర్వహించిన చౌక ధరల దుకాణాల ద్వారా విక్రయించిన ఆహారధాన్యాలపై నాలుగువ్వర లక్షల రూపాయలు అమ్మకంపన్ను కార్పొరేషన్ బకాయి పడిన విషయం పాఠకులకు విదితమే.

ఇప్పు డాధారంటు జారీకావడంతో నగర మేయర్, కమిషనర్ తెనమ్యా అధికారులను అభ్యర్థించి విలువుదల ఉత్తర్వు సాంధినట్లు తెలుస్తున్నది. అయితే ఈ ఉత్తర్వు బ్యాంకు అధికారులకు ఇంకా అందజేయబడలేదు.

కామన్వెల్తు సంబంధాల సప్తమ మహాసభ

భారత ప్రతినిధివర్గంలో డా॥ రషీదుద్దీన్‌కు సభ్యత్వం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4: ఈ నెల 5 వ తేదీనుండి 15 వ తేదీదాకా ఢిల్లీలో జరగనున్న కామన్వెల్త్ సంబంధాల సప్తమ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గ సభ్యులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజకీయశాస్త్రం శాఖ ప్రధానాచార్యుడైన డాక్టర్ రషీదుద్దీన్ ఖాన్ నియమితులైనారు.

డాక్టర్ ఖాన్ నేడు ఇక్కడినుండి ఢిల్లీకి బయలుదేరి వెడతారు.

భారత ప్రతినిధివర్గంలో శ్రీయుతులు అశోక్‌మెహతా, లెఫ్టినెంట్‌జనరల్ జ్ఞాని, డాక్టర్ లోకనాథన్, డాక్టర్ పి. యన్. ధార్, శ్రీ గాడ్గిల్, ఫ్రాంక్ అంథోని, ఫ్రాంక్ మొరేస్ సభ్యులు.

బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక, నైజీరియా, పాకిస్తాన్, జాంబియా, ఉగాండ, ఘనా, మలేసియాదేశాల ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు.

బక్షీపై ఆరోణల దర్యాప్తుకు సంఘం

శ్రీనగరు, జనవరి 4: మాజీ ముఖ్యమంత్రి బక్షీగులాం మహమ్మద్ పై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి దర్యాప్తు చేసేందుకు ఒకే సభ్యుడు గల సంఘాన్ని ఈ నెల మూడవ వారంలో ఏర్పాటు చేస్తుంది తెలిసింది. ఆరోపణలకు తుదిరూపం ఇస్తున్నారు.

ఈ దర్యాప్తు సంఘం రిటైర్డ్ జడ్జి పదవిలోనే వుంటుంది. న్యాయమూర్తి దాసు,లేక అయ్యంగారు నియమింపబడవచ్చునని కుంటున్నారు.

కార్పొరేషన్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

హైదరాబాద్, జనవరి 4: బాలగండ్ నియోజకవర్గమునుండి నిన్న జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధరంపాల్ గెలిచారు.

ఓటింగ్ వివరాలు: మొత్తం ఓటర్లు 6329 మొత్తం పోలైనది 3824, శ్రీధరంపాల్‌కు 1542, శ్రీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాన్ (మజ్లిస్) 1186, శ్రీ రెబ్బా అంజయ్య (ఇం) 1019 శ్రీ జమీల్ అహమ్మద్‌బేగ్ (ఇం) 38, చెల్లనిఓట్లు 39. శ్రీ జమీల్ అహమ్మద్‌బేగ్ (ఇం) కు ధరావత్తు పోయింది.

శ్రీ ధరంపాల్ ఎన్నికతో కార్పొరేషన్‌లోని 94 సభ్యులలో కాంగ్రెసు బలం 55 అయింది. ఇంకో స్థానానికి నాంపల్లినుండి ఫిబ్రవరిలో ఎన్నిక జరుగుతుంది.

గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలకు ప్రాధాన్యం

చతుర్థ ప్రణాళికపై జాతీయాభివృద్ధి మండలియొక్క సంఘం సూచన

న్యూఢిల్లీ, జనవరి 3: చతుర్థప్రణాళికలో గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలకు అధికప్రాధాన్యం ఇవ్వాలని జాతీయ అభివృద్ధిమండలి తాలూకు పరిశ్రమ, విద్యుచ్ఛక్తి, రవాణాల సంఘం సూచించింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వ్యవహారాన్ని కేంద్రం స్వీకరించే సమస్యపై తదుపరి సమావేశంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రణాళికా సంఘం ఇంకా చర్చలు జరపాలని సంఘం భావించింది.

జాతీయ అభివృద్ధిమండలి నెలకొల్పిన 5 సంఘాలలో చర్చలు జరిపి రాబట్టిన ఏకాభిప్రాయాన్నిబట్టి చతుర్థ ప్రణాళికనురూపొందించాలని ఉన్నదని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ఈ సంఘ సమావేశంలో చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి సంబంధించిన ముఖ్యసమస్యలపై ప్రణాళికాసంఘం సభ్యుడు ప్రొఫెసరు ఎం. ఎస్ థాకర్ చర్చను ప్రారంభించారు. 1970–71 నాటికి 220 లక్షల కిలోవాట్లు విద్యుదుత్పత్తికి ప్రణాళికా సంఘం లక్ష్యాన్ని వేసుకున్నదని, ఈ మొత్తం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాల అవసరాలకు సరిపోతోందనిభావిస్తున్నామని శ్రీ థాకర్ తెల్పారు. విద్యుత్‌సంస్థల సంరక్షణ నిర్వహణాసామర్థ్యాన్ని విస్తరించాలని సంకల్పించినట్లు ఆయన తెలియచేశారు. ఈ విధంగా వీలినంచేసే నిర్వహించటంవల్ల చతుర్థ ప్రణాళికలో రు 200 కోట్లు మిగులుతాయని అంచనా. దీనికితోడు పోషణకయ్యే ఖర్చులో ఏటా రు 19 కోట్లు మిగులుతాయి.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఇంతకన్నా పెద్ద పథకాన్ని వేసుకోవలసి ఉన్నదని నీటివనరులు, విద్యుచ్ఛక్తి, శాఖలమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నొక్కివెప్పారు. చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి 240 లక్షల కిలోవాట్లమేర ఉత్పత్తి పెట్టుకోవాలని అయన అభిప్రాయం.

రెండు, అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ఉద్దేశంతో నెలకొల్పబడే పెద్ద విద్యుత్కేంద్రాల విషయంలో ఆ ప్రాజెక్టుకు పెట్టుబడి పెట్టడంలో, నిర్వహణలో కేంద్రం, ఆ రాష్ట్రాలు పాల్గొనాలని సభ్యులు సూచించారు.

సమావేశంలో మధ్యప్రదేశ్, గుజరాత్, బంబాయి ముఖ్యమంత్రులు, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మద్రాసు,మైసూరు, పశ్చిమబెంగాల్, బీహారుల పరిశ్రమ, విద్యుచ్ఛక్తి, అభివృద్ధిశాఖల మంత్రులు పాల్గొన్నారు.

శాస్త్రి వాషింగ్టన్ మాస్కో యాత్రలు

న్యూఢిల్లీ, జనవరి 3: వచ్చే వేసవిలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మాస్కో, వాషింగ్టన్ యాత్రలకు కొంత ప్రాముఖ్యం కలదని పి.టి.ఐ. రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

బడ్జెట్ సమావేశం ముగియగానే శ్రీ శాస్త్రి వెడతారు. అయితే ఏ అంశాలు అక్కడ చర్చించబడేది ఇంకా తేల్చలేదు. ఉభయదేశాలలోను ఆయనకు ఘనస్వాగతం లభిస్తుంది. రష్యా ప్రధాని శ్రీ కోసిజన్ శ్రీ శాస్త్రికి క్రొత్త ఏమీకారు. ఉభయులు గత 'మే' లో ఇక్కడ కలుసుకున్నారు. ఇటీవల ఉభయుల మధ్య సాగిన ఉత్తరప్రత్యుత్తరాలలోకూడ పరస్పర ఆదరాభిమానాలు వెల్లడించుకున్నారు. శాంతియుత సహజీవనసూత్రం ఆధారంగా స్నేహసహకారాలు మరింత దృఢతరంగావించుకోవాలని ఆసక్తితో వున్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల తగ్గింపుకు, ప్రపంచశాంతి అవకాశాలు పెంపొందించేందుకు గట్టిగా కృషిచేయాలని నిశ్చయించుకున్నారు.

అయితే శాస్త్రి–జాన్సన్ సమావేశం ఇదే ప్రథమంకానుంది. రెండుదేశాల సంబంధాలు సామరస్యపూర్వకంగానే వున్నాయి. మరింత పరస్పర సహకారానికి, ఆవగాహనకు, ఈ సమావేశం దోహదమివ్వగలదని పరిశీలకుల భావంగా వున్నది. ప్రపంచశాంతి సౌభాగ్యాలకై రెండు దేశాలు సమైక్యంగా కృషిచేయాలని శ్రీ కెనెడీ పలికే శ్రీ జాన్సన్‌కూడ అభిలషిస్తున్నారని ఇటీవల దౌత్యస్థాయి సంప్రతింపులో వెల్లడయింది.

విజయవాడ పాలప్రాజెక్టు

ప్రిన్స్ ఫిలిప్ ప్రారంభించే అవకాశం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయనాడ, జనవరి 4: విజయవాడలోని పాలసరఫరా ప్రాజెక్టును వచ్చేనెలలో ఎలిజబెత్ రాణి భర్త ప్రిన్స్ ఫిలిప్ ప్రారంభోత్సవం చేయవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు; అయితే ఈ విషయంలో ఇంకా నిర్ణయం జరగలేదనీ, సంప్రతింపులు జరుగుతున్నాయనీ అయన అన్నారు.

గుజరాత్‌లో అణు ధార్మికపు ఖనిజాలు

రాజకోట, జనవరి 4:

గుజరాత్ రాష్ట్రంలోని బరోడాజిల్లాలో అంబాడంగర్ అనే చోట కార్బొనైట్ అనేసేరుగల ఒక ఖనిజనిధి కనిపించినట్లు యిద్దరు భూగర్భశాస్త్రజ్ఞులు వెల్లడించారు.

గుజరాత్‌లో ఈ ఖనిజం లభించటాన్నిబట్టి రేడియోధార్మికశక్తిగల ఖనిజాలు కొన్ని అదేప్రాంతంలో దొరకవచ్చునని భావించబడుతున్నది.

ఈ కార్బొనైట్ రాళ్ళసంగతి యింతవరకు ఎవరికీ తెలియదు.

రేడియో ధార్మికశక్తిగల ఖనిజాలు అక్కడ అభివృద్ధియ్యేవుక్షంలో అణుశాస్త్రాభివృద్ధికి గుజరాత్ గొప్ప దోహదంకలిగించినట్లు అవుతుంది.

రక్షణమంత్రి ప్రకటన

క్వాలాలంపూర్, జనవరి 4: సమితినుంచి ఇండొనీషియా నిష్క్రమించింది కాబట్టి ఇక అధికముగా దండయాత్రలు సాగించవచ్చుననే భయంతో మలేషియా ఆత్మరక్షణకు తగు చర్యలు తీసుకున్నదని ఫెడరల్ ఉపప్రధాని రక్షణమంత్రి యిన్ అబ్దుల్ రజాక్ తెలియజేశారు.

మలేసియాలో ఏమూల దండయాత్రజరిగినా ఎదుర్కొనటానికి సిద్ధంగా వున్నామని అయన అన్నారు.

కువైట్ కొత్త మంత్రివర్గం

అమ్మన్, జనవరి 3: కువైట్ ప్రధాని షేక్ అబ్దుల్‌సలీం అల్‌సబా కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినట్లు కువైట్ రేడియో నేడు ప్రకటించింది.

ఇందులో 14 మంది మంత్రులువున్నారు. నేడు ప్రమాణస్వీకారం చేశారు.

పరదాస్యంలో పతనమైన నైతికప్రమాణాల ఉద్ధరణ

సాధువులకర్తవ్యం: భారత సాధుసమాజ్ మహాసభకు నందా సందేశం

చెంగనచేరి (కేరళ), జనవరి 4: సాధువులంటే ఈ దేశంలో ప్రజలకు చాలా భక్తితాత్పర్యాలు కలవనీ, కినుక చిరకాల పరదాస్యంలో పతనమైన నైతికప్రమాణాల పునరుద్ధరణలో సాధువులు ప్రముఖపాత్ర వహించగలరనీ జేశీయ వ్యవహారాల మంత్రి గుల్జారీలాల్ నందా నిన్న నిక్కడ ప్రారంభమైన అఖిలభారత సాధుసమాజ్ అయిదవ మహాసభకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

మహాసభ అధ్యక్షులు స్వామి మంగళదేవ్ పరిపాలనమూ, ప్రజాహిత జీవితాన్ని పరిశుద్ధం చేసేందుకు పూనుకొన్నందుకు శ్రీ నందాను అభినందించి, అయన కృషి ఫలించాలని ఆశీర్వదించారు. ఈ దేశంలోని సాధువులంతా దేశ శ్రేయస్సుకూ, ప్రపంచశాంతికీ తమ సర్వశక్తులూ వినియోగించి కృషిచేయాలని అయన ఉద్బోధించారు.

అస్సాం వినా తక్కిన అన్నిరాష్ట్రాలనుంచీ 300 పైచిలుకు సాధువులు ఈ మహాసభకు వచ్చేశారు. ప్రారంభోత్సవానికి సుమారు 8 వేలమంది హాజరైనారు. ప్రారంభంలో సంత్ తుకడోజీ మహారాజ్ జవాహర్‌లాల్ నెహ్రూ నిర్యాణం, దేశానికీ, ప్రపంచానికీ అయన చేసినసేవ గురించి ప్రస్తావించిన మీదట యానమ్మంది 2 నిమిషాలు మౌనం పాటించి, నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించారు.

సమాజం ప్రధాన కార్యదర్శి స్వామి హరినారాయణానంద వార్షిక నివేదికనుసమర్పిస్తూ దేశంలోని సాధువుల పీఠాలన్నిటికీ దేశసేవకు ఏకవేదికను ఈ సమాజం సమకూర్చుతున్నదన్నారు. 1960 నుంచి ఈ సమాజం సదాచారోద్యమ ప్రచారానికి 500 సభలు జరిపిందనీ, ప్రజాశ్రేయస్సుకు ఉపకరించే కార్యక్రమాలలో ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపాలన్న చైతన్యం సాధువులలో కలుగుతున్నదని అయన చెప్పారు.

స్వామి మంగళదేవ్‌జీ అధ్యక్షోపన్యాసంలో మొదట సనాతనధర్మ నిర్మాతఅయిన జవాహర్‌లాల్ నెహ్రూ వేరు లేపోటంలో విధారకరమంటూ దేశానికీ, ప్రపంచానికీ అయన చేసిన సేవలను స్మరించారు. సాధుసమాజం సదాచార ప్రచారానికి అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు.మత సంస్థలు, మఠాలూ కలకాలంగా సంసార బంధాలను త్యజించి విరాగులైన సాధువుల యాజమాన్యంలో వుంటూ వచ్చాయని ఈ విషయంలో ప్రభుత్వ జోక్యాన్ని ఈసమాజం నహించజాలదని అన్నారు.

మతాధిపతులు కొందరు ఆచార సంప్రదాయాలకు విరుద్ధంగా వివాహాలు చేసుకొన్న సందర్భాలు కొన్నివున్నవనీ, అట్టివారిని ఆ పదవి లభ్యతనుంచి తొలగించాలనీ అయన కోరారు. మతసంస్థల అధ్యక్షులు జీవితకాలం నిర్వహణకు పైన్నా శాసనం చేయనున్నట్లు యితే, అందు కాక మరింత దేనిదాటు జరిగితే, అందులో ఈ సమాజానికి ప్రాతినిధ్యం సమకూర్చాలనీ అన్నారు.

ఈ దేశంలో విదేశీ మతప్రచారకులూ, పాస్టరులో ఎంత సంఖ్యాకవర్గంవారూ వేదనమూ, అమాయకులనూ, అసహాయులనూ అరలుచూపీ, బెదిరించి అన్యమతాలు అనరం చేయటమ్లు చేయటాన్ని స్వామిజీ గర్హించారు

మతసంస్థలకిచ్చే విరాళాలను రాజకీయాలనుంచి మినహాయించాలని, గోధనం విషయంలో నియమాలు ఏర్పరచాలని అయన కోరారు.

ఉప్పుటేరు అభివృద్ధి పథకం

జి. జగన్నాథరాజు సూచనలు

హైదరాబాద్, జనవరి 4: ఉప్పుటేరు అభివృద్ధి పథకముక్రింద ఆంధ్రప్రదేశ్‌లో వరదనీరోధక మార్గాలను సూచించుటకు కేంద్రము ఏర్పాటుచేసిన ఉప్పులాధికార సంస్థ తిక ప్రతినిధుల సంఘానికి భీమవరం మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ టి. జగన్నాథరాజు కొన్నిసూచనలు చేశారు.

ఉప్పుటేరు గర్భమును 1320 అడుగులకు హెచ్చించడము, ఇరువైపుల మూడు అడుగుల ఎత్తున వరదకట్టల నిర్మాణము, జువ్వకనుమ, పేరంటాలు కనుమ కలిసేచోట ఉప్పుటేరు మీద రెగ్యులేటర్ నిర్మాణము, డిస్ట్రిక్టులో ఉప్పుటేరును లోతుచేయడములాంటివి యీ సూచనలలో వున్నాయి.

ప్రతినిధిసంఘం పశ్చిమగోదావరి జిల్లాకు వెళ్లినప్పుడు శ్రీ రాజు ఉప్పుటేరు అభివృద్ధి పథకముక్రింద బుడమేరు రిజర్వాయర్, బుడమేరు మళ్ళింపు, బుడమేరు వరదకట్టలు, తమ్మిలేరు రిజర్వాయర్, తమ్మిలేరు వరదకట్టలు, ఎర్రదాలవ రిజర్వాయర్‌గా మొత్తము ఆరుసూచనలు చేశారు.

మొదట్లో ఇదివరకు సూచించబడిన పైపథకములను నిలదమువేస్తూ ఇసన్నీ కొల్లేరు మట్టము 86 అడుగులకు మించకనే భూమితో చేయబడనాయనీ, ఈ సంవత్సరము కొల్లేరు మట్టము 9 అడుగుల 8 అంగుళాలు దాటిందనీ, అందువలన ఇసన్నీ పూరి అయినా కొల్లేరు వరదసమస్య పూర్తిగా పరిష్కారము కాదని శ్రీ రాజు తెలియజేశారు.

నిజ్జాప్తిలో శ్రీ రాజు ఇంకా ఇలా చెప్పారు. "1955, 56, 59, 63 లలో వరుసగా 288, 139, 306, 106 లక్షల రూపాయల నష్టం వచ్చింది. ఈ సంవత్సరము అంతకంటె ఎక్కువగా ఉంటుంది. లక్షన్నర ఎండోమ్మిదివేల యకరాలకు మునుపు తగులుతుంది. పైర్లనష్టము రు 10 కోట్లవరకు ఉండవచ్చని అంచనా. మునిగిపోయిన భూములకు రిమిషన్‌ద్వారా ప్రభుత్వానికి రు 20 లక్షలు నష్టము ప్రతిపాదనవస్తోంది. వరదబాధితుల సహాయానికి ప్రభుత్వము అనేకపథకాలు ఖర్చుచేయవలసి వస్తోంది.

పైనతెలిపిన పథకాలను అమలుజరిపే డెల్టా భూములనుంచి అదనముగా 3 లక్షలటన్నుల ధాన్యము లభిస్తుంది. ఎగువప్రాంతాలలో 75 వేల టన్నుల బుడమధాన్యము అదనముగా పండుతుంది. సాలీనా నష్టమును, దేశ ఆహార పరిస్థితిపై దానిప్రభావమును గమనించి ధనాభావమువల్ల రాష్ట్రప్రభుత్వము వీనిని నిర్మించేస్థితిలో లేనందున ఖర్చుకు వెనుకాడకుండా కేంద్రమే చేబట్టి వీనిని నిర్మించాలి."

ముఖ్యమంత్రి సూచన: సంవత్సర సందేశం

విజయవాడ, జనవరి 4: "కష్టపడి పని చేస్తేనే మనమూ, మన దేశమూ బాగుపడేది. కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, అధికారులు ఎవరైనా ఇంతే. ఇతరులపై ఆధారపడకన్న మనవన్తత్వాన్ని ప్రజలు పోగొట్టుకోవాలి. ఎవరికివారు తమ శక్తికొద్దీ దేశాభ్యుదయానికి నడుంకట్టి పనిచేయాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్రప్రజలకు మాతవసంవత్సర సందేశం ఇచ్చారు.

రెండేళ్ల మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు

హైదరాబాద్, జనవరి 4: ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో ప్రత్యేక నైపుణ్యం సంపాదించేందుకు వీలుకల్పించే రెండు సంవత్సరాల మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్టడానికి రాష్ట్రప్రభుత్వం ఆమోదం లభించింది.

1969 నాటికి ఆహారపు కొరత నిర్మూలన

ఇంజనీర్లు, వ్యవసాయ నిపుణుల కృషి సమన్వయానికి ఉపరాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 3:

బుద్ధిబలంతోను, నిజాయితీతోను నిరంతర పరిశ్రమ చేయటంద్వారా 1969 నాటికి దేశంలో ఆహారకొరతను తుడిచివేయవలసినదిగా ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుసేన్ సీటి పనరులు, విద్యుచ్ఛక్తిశాఖ ఇంజనీర్లకు విజ్ఞప్తిచేశారు.

మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాలు 1969 లో జరగనున్నాయనీ, కాబట్టి, 1966 లో ఆహార స్వయంసమృద్ధి సాధించటానికి కావలసిన 10 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను పండించేందుకు భారతదేశం అప్పటికి 10 కోట్ల ఎకరాలభూమిని పోగుచేస్తూ ఉండాలని కేంద్ర నీటివనరులు, విద్యుచ్ఛక్తి శాఖ భావిస్తున్నది.

ఆహారధాన్యాల దిగుమతులు, దేశంయొక్క సాధన సామాగ్రికి తోడిపేస్తాయి కాబట్టి, ఏమైనప్పటికీ, యీ ప్రవాహాన్ని నిరోధించవలసి ఉన్నదని కేంద్ర నీటివనరులు, విద్యుచ్ఛక్తి మండలి 37 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు.

ఆహారధాన్యాల విషయంలో భారతదేశం స్వయం సమృద్ధంగా ఉండాలని సూచిస్తూ, యీ పని సాధిస్తేనప్ప, ప్రజల జీవనప్రమాణం, ఎదుగూబొదుగూ లేకుండా యిప్పుడున్న ఆ ప్రథమస్థాయిలోనే ఉంటుందని అయన తెలియజెశారు. ఒక నారం రోజులపాటు జరుగనున్న యీ సమావేశానికి, భారత సింహళాలనుంచి, ప్రముఖ ఇంజనీర్లు హాజరవుతున్నారు.

సమన్వయం

ఒక ప్రాజెక్టు యొక్క వివిధదశలలోనూ దర్యాప్తు సమానా. ఏధ రచనల–ప్లానింగులో, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ నిపుణుల మధ్య వీలైనంతవరకు గరిష్ఠ స్థాయిలో సహకార సమన్వయ భావాలు పొసగవలసి ఉన్నదని డా. జకీర్ హుసేన్ సూచించారు.

"ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఏర్పాటుచేసే వ్యవస్థ వివిధ స్థాయిలోను వ్యవసాయ నిపుణులు, ఉండాలి. ఇరిగేషన్ ఇంజనీర్లకు, వ్యవసాయ విషయాలలోను, వ్యవసాయపు నిపుణులకు, ఇరిగేషన్ విషయాలలోను, పురశ్చరణ తరగతులు ఏర్పాటు కావాలి.

"ప్రధానమైన మురుగునీటి పారుదల సమస్యను విస్మరించరాదు, ఒకవైపు ఎక్కువ నీటిపారుదలను క్రిందికి తెస్తూ ఉండగా, నాలాభూమి నీటి ఎద్దడివల్ల, చవుడుపట్టి పోవటంవల్ల వ్యర్థమైపోతున్నది.

"ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా, వరదనిరోధకచర్యలు ఎన్ని తీసుకున్నా, వరదలు నిరోధం అసాధ్యంగా కనిపిస్తున్నది. దీని మూలంగా ఆహారకొరత ఏర్పడుతున్నది.

సహజసిద్ధమైన మురుగు ప్రవాహాలకు అడ్డులేకుండా తమ పథకాలను రూపొందించుకోవటంలో ఇరిగేషన్ ఇంజనీర్లు, రోడ్లు, రైల్వే ఇంజనీర్ల సమన్వితి సహకారంతో పని చేయాలి" అని ఉపరాష్ట్రపతి సూచించారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి అవశ్యకత

దేశంయొక్క సర్వతోముఖమైన అభివృద్ధికి గ్రామీణ విద్యుచ్ఛక్తి అత్యావశ్యకమనీ రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డులు,పెట్టుబడిమొత్తాలకు తగిన ప్రతిఫలంరాదనే ఉద్దేశ్యంతో తమ ఆర్థికసంపత్తిని గ్రామీణ విద్యుదీకరణకు మరల్చటానికి విముఖంగా ఉన్నాయనీ ఉపరాష్ట్రపతి అన్నారు.

గాంధీజీ శతజయంతి నాటికి–1969–లక్షగ్రామాలకు విద్యుచ్ఛక్తి సమకూర్చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించినందుకు హర్షం వెలిబుచ్చారు. గ్రామీణ విద్యుదీకరణ, ఆహార సమస్య పరిష్కారానికి గూడా తోడ్పడగలదన్నారు.

అణుశక్తి కేంద్రంపై త్వరలో జరుగనున్న సదస్సు, దేశానికి గొప్ప ప్రయోజనకరంగా ఉండగలదనే ఆశిస్తున్నానని డా॥ జకీర్ హుసేన్ తెలిపారు.

కేరళ విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ యు. చండునాయర్, సమావేశానికి అధ్యక్షతవహించారు.

నీటివనరులు విద్యుచ్ఛక్తి రంగంలో ప్రాథమిక, ప్రాతిపదిక పరిశోధనపై రు 3 కోట్ల 10 లక్షల ఖర్చుపెట్టటానికి, బోర్డు సిఫార్సుచేసి ఉన్నదని శ్రీ నాయర్ తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. ప్రధానమైన నదీ లోయలన్నిటిలోను వరద నూదన నర్మతిని ప్రవేశపెట్టాలనీ ముఖ్యం, చిన్న, మధ్యరకపు ప్రాజెక్టుల విషయంలో శ్రద్ధ వహించాలనీ అయన సూచించారు.

పరిశోధన, నమూనా రచనా ఇంజనీర్లను ప్రత్యేకంగా గుర్తించి – కీడర్‌ను వ్యవస్థీకరించాలన్నారు 'ఇండియన్ సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్' (ఐ ఎస్, ఇ) ఉద్యోగ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించవలసినదిగా శ్రీ నాయర్ కోరారు.

బాపుల తత్వకం గడువు పొడిగింపు

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, జనవరి 2: బాపులతత్వకం పథకం క్రింద 1960-61 లో మంజూరు అయిన బాపుల తత్వకానికి గడువును 1965 ఏప్రిల్ వరకూ ప్రభుత్వం పొడిగించింది.

ఇందుకు వ్యవసాయ మంత్రి ఎ. బలరాం రెడ్డికి ధన్యవాదాలర్పిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సేలం సిద్ధారెడ్డి (సిం. ఎల్. సి.) ఒక ప్రకటన చేశారు. బాపుల తత్వం పూర్తిచేయనివారు వీలైనంత త్వరలో అవనిపేసి, ఈ పథకం క్రింద ఇవ్వబడిన బుణాలు గ్రాంట్లుగా మార్చుకోండి ప్రయోజనాన్ని పొందాలని శ్రీరెడ్డికోరారు.

ప్రభుత్వ ఉత్తరువు కలెక్టర్లకు టెలిగ్రాముల ద్వారా పంపబడుతున్నదనీ, కనుక ఈలోగా బుణాలు వసూలుకు రైతుల ఆస్తులను అమ్మచేయటం వగైరా చర్యలకు పూనుకోవద్దని శ్రీ రెడ్డి స్థానికాధికారులను కోరుతున్నారు.

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము 'SOMRAJI' తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. ప్రజలకు మేలుచేయుటకై 1000 రోగులకు బక్కొక్క పాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.

Punjab Ayurved Bhavan (B)
P. O. Katri Sarai (Gaza)

నిరాటంకమునగాను ఆకర్షణీయమునగాను వ్రాయుటకున్

ఫౌంటెన్ పెన్ నిరాలా

ఇండస్ట్రియల్ రిసెర్చి కార్పొరేషన్ వుద్రాణము!

సుఖాంత చలన చిత్రము

గొంతు నొప్పి త్వరలో నివారించ బడినది...

అతని గొంతు నొప్పిగానుండి గుండెల్లో దారగ

అనంతపురం జిల్లాలో చౌకధరల పోలీసు మూసివేత

—కలెక్టరు వెల్లడి

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, జనవరి 4: అనంతపురంజిల్లాలోని చౌక ధాన్యపు డిపోలన్ని యీనెల 1 వ తేదీనుండి మూసివేయబడినవని, రేషన్ షాపులు మాత్ర ముంటాయని జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వేంకటేశ్వరరావు మొన్న పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఆయన యింకా యిలా చెప్పారు: "గోదుములు రాలేదు. ఎప్పుడు వచ్చునో చెప్పజాలను. జిల్లాలో పండినపంట యితర ప్రాంతములకు పోకుండా కట్టుదిట్టాలు చేయడము జరుగుతుంది. రైతులు, భూస్వాములు తమ ధాన్యమును జిల్లాలోని ఏప్రాంతమునుండైనా తెచ్చుకొనుటకు ఎట్టి అభ్యంతరములేదు. అట్లు ఎవరైనా అభ్యంతరపరిచినచో, ఆ విషయాన్ని నా దృష్టికితెస్తే, విచారిస్తాను. ఇతర రాష్ట్రాలకు ధాన్యము తీసుకపోవలసినచో సివిల్ సప్లయిస్ సీనియర్ అనుమతిని పొందాలి. ఉత్పత్తిదారులకుగాక ఇతర వినిమయదారులకు నెలకు 3400 టన్నుల ధాన్యము అవసరము. ఆ ధాన్యమును మేనెలనుండి తెప్పించగలను.

రెడ్డిపల్లిదగ్గర బహరంగిజెట్టీలు నిర్మాణమునకు 30 ఎకరాస్థలము సేకరించబడినది. పట్టణములో రిక్షాలు నడుపుటకు ప్రభుత్వము అనుమతించుటలేదు. కాని బస్సులు నడుపుటకు ఎవ్వరైనా పూనుకోవచ్చు."

కమ్యూనిస్టుల అరెస్టు

అనంతపురంజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వైజాంఅలీని (అతివాది) రాయదుర్గంలోను, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు శ్రీ ఘనే నాయకును బుక్కపట్నంలోను అరెస్టుచేసినట్లు తెలిసింది. వీరిద్దరిని హైదరాబాద్‌కు తీసుకవెళ్లినట్లు తెలిసింది.

స్టాకు మండి సిద్ధంగా నున్నవి



గోడ గడియారములు
గంటలు కొట్టేవి, గంటలు కొట్టనివి
5 ఏండ్లు పూచీ



అలారం టైమ్ పీసులు
3 ఏండ్లు పూచీ

ప్రభుత్వమునకు, రైతులకు, అన్ని రాష్ట్రములలోని పంచాయితీలకు మేమే యెక్కువగా సప్లయి చేస్తున్నాము.

GANI & SONS
55, Rattan Bazaar,
MADRAS-3
Branch: 5-A, Brigade Road,
BANGALORE-1

దేవళమాదలి గ్రామంలో రెండువర్గాల కొట్లాట

ఒకరి మరణం: నలుగురికి గాయాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4: శ్రీకాకుళం జిల్లాలోని దేవళమాదల గ్రామసమీపంలో గత నెల 30 వ తేదీనాడు రెండువర్గాలమధ్య జరిగిన కొట్లాటలో బి. మంగలయ్య అనే వ్యక్తి మరణించాడు. మరి నలుగురు గాయపడ్డారని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఇచ్ఛాపురంనుండి దేవళమాదలికి బయలుదేరిన వ్యక్తులు తిరిగివస్తుండగా సదిమంది కర్రలు, బరిసెలతో వారిపై దాడి జరిపారని తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, డిసెంబర్ 23: కరీంనగర్ జిల్లా, సిరిల్ల తాలూకా, తంగిపల్లి గ్రామంలో 3 పారిశ్రామిక సర్వీసులకు, 46 వ్యవసాయ సర్వీసులకు, 39 ఇండ్లకు, 26 వీధి దీపాలకు రూ 1,46,100 లవ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి వ్యవహారాల మండలి ఫీవ్‌ఇంజనీరు ఆమోదించారు.

తెలుగుచరిత చిత్రణలో నూతన అధ్యాయం

మధురిన్ తీసుకోండి

దివ్యముగా చక్కెరకు బదులుగా వాడవచ్చును
మాత్ర రూపములో కేలరీలు లేకుండా తీపిదనము నిచ్చును

మధుమేహరోగులకు ప్రత్యేకముగా సిఫారసు చేయబడింది: వికారణముపట్టినైనా "చక్కెర వద్దంటే" అనువారికి, ఆహారము తగ్గించుకొనువారికి మరియు లివికాలో వాడువారికి.
• తక్షణము పూర్తిగా కరిగిపోవును • ఒక మాత్ర ఒక టీ చెంచాడు చక్కెరకు సమానము • కారము తక్కువ • అత్యుత్తమమైన ఉత్పత్తి—యు. ఎస్. పి. మరియు బి. పి. స్టాండర్డ్‌లను అనుసరించి పుంటును.

సారాభాయ్ కెమికల్స్



జనవరి 1 వ తేదీన నూతన సంవత్సరాభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారిని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తమ నివాస భవన ఆవరణలో కలుసుకున్నప్పటి చిత్రం. ఆటోగ్రాఫ్‌ల పుస కంలో శ్రీ శాస్త్రి సంతకం చేస్తున్నారు.

చెరువుగర్భాలలోని భూములకు పట్టాలు

రివెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ: నెల్లూరు జిల్లాలో పర్యటన

(స్వకీయ విలేఖరి)

కనిగిరి, జనవరి 4: చెలువుల గర్భాల్లో, నీటి మునక లేని ప్రాంతాల సాగుచేసిన వారిపై విధించిన అపరాధ సుంకాల విషయం విచారించి, ఆక్షేపణ లేదని తోచినచో వెంటనేరద్దుచేయమని కలెక్టరును ఆదేశిస్తాను. అలాంటి భూములకు పట్టాలు యివ్వమని కూడా చెప్తాను. అని రివెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రా రెడ్డి చెప్పారు.

నెల్లూరు జిల్లాలో పర్యటన సందర్భంగా ఆయనచోట్ల జరిగినసభలలో మాట్లాడుతూ వినతి పత్రాలకు సమాధానంగానూ రివెన్యూ మంత్రి యింకా ఇలా అన్నారు:

"27 లక్షల ఎకరాల బంజర్ భూములు బీదలకు పంచాము. ఇతర రాష్ట్రములకంటే ఎక్కువగా పట్టాలు యిచ్చాము. ఇంకా 7½ లక్షల ఎకరాల బంజరు భూములను త్వరలో పంపిణీచేస్తాము. రైతులు తమ బాధ్యతలను గుర్తించి, పన్నులుచెల్లించి రసీదులు పొందాలి.

సామశిల ప్రాజెక్టు వస్తే, రాజకీయములను వొదులుకుంటానని మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి అన్నారు. వారి ఆ వేదన గమనించినాను."

మంత్రి శ్రీ ఏ. సి. మాట్లాడుతూ ఇలా అన్నారు: "నాదగ్గరికివచ్చిన మైనర్ ఇరిగేషన్ పథకాలను నిష్పాక్షికంగా మంజూరు చేస్తున్నాను. గండిపాళ ప్రాజెక్టు (చెలువు)ను 4 వ ప్రణాళికలో చేర్చుటకు ప్రయత్నము చేస్తున్నాను."

ఉదయగిరి పంచాయతీ సమితి భవనానికి పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శ్రీకారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగినసభకు రివెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఉదయగిరి సమితివారు మంత్రుల గౌరవార్థం విందు చేశారు.

వింజమూరులో సమితి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి కొండనాయుడు మంత్రులకు స్వాగతంచెప్పి, వినతిపత్రాలు చదివి సమర్పించారు.

మంత్రులిరువురు కనిగిరికి వెళ్లగానే సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకయ్యనాయుడు వారికి స్వాగతం చెప్పారు. శ్రీ పి. వెంకటరెడ్డి, శ్రీ కొండయ్యగార్లు కనిగిరి తాలూకా పరిస్థితులను మంత్రులకు విన్నవించుకున్నారు.

మంత్రులవెంట శ్రీ యుతులు ఎస్. చంద్రశేఖరరెడ్డి ఆనం సంజీవరెడ్డి, కొవ్వూరామయ్య చౌదరి, పులి వెంకటరెడ్డిగార్లు వెళ్లారు.

కందుకూరులో మంత్రులకు కొండపి సమితి అధ్యక్షుడు శ్రీ గుండవేటి పట్టాభి రామస్వామి చౌదరి, ఉలవపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి, తర్లుపాడు సమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద, శ్రీ దిని పిచ్చయ్య, శ్రీ ఎన్. వెంచు రామానాయుడు, శ్రీ దిరిసాల రమణ రెడ్డి, బి. వేంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

కందుకూరులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ఓట్లు సంపాదించుకోడానికి భూములిస్తాము అన్న కోమని చెప్పడం సరికాదని, భూముల విషయంలో కలైన పరిష్కరణ పుండేట్లు చూస్తానని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

అంతకుముందు శ్రీ ఎన్. చెంచు రామానాయుడు మాట్లాడుతూ, స్వాతంత్ర్యము కోసం త్యాగంచేసిన పాత కాంగ్రెసువారిని గౌరవించాలని, వారి సలహాలను తీసుకోవాలని అన్నారు. శ్రీ పి. శ్రీధరరావు జనాబాదీ మార్చిలోపే జరగాలన్నారు. సెటిల్‌మెంట్‌లో అనుభవము ఒకరికైతే, ఆ భూములకు పట్టాలు నేరోరి పేరుతో పున్నవని, సెటిల్‌మెంట్ వారుచేస్తున్న అవక తవకలను సవరించాలని, మైనర్ ఇరిగేషన్ చెఱువులకు ప్రాధాన్యత యివ్వాలని శ్రీ రాలిపాటి మహానంద అన్నారు.

మంత్రులు కందుకూరు పంచాయతీ కార్యాలయానికి వెళ్లగా వారికి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పిచ్చయ్య స్వాగతం చెప్పారు. తేపీటివిందు చేశారు.

అంజూరు మంచినీటి సప్లయి పథకం అమలు

శ్రీమతి రాజేశ్వరమ్మచే శంకుస్థాపన

రాజమండ్రి, జనవరి 1: అంజూరు గ్రామానికి మంచినీటి సరఫరా పథకం అమలుకు, కపిశేశ్వరపురం పంచాయతీ సమితి అధ్యక్షురాలు శ్రీమతి బలుసు రాజేశ్వరమ్మ గత సోమవారం శంకుస్థాపనచేసి, ప్రారంభోత్సవం జరిపారు.

ఈ పథకర అమలుకు రు 34 వేలు ఖర్చు అవుతుందని అంచనావేశారు. మహిళలు కాలాన్ని వృథాపుచ్చక తమ ఆర్థిక పరిస్థితిని, జీవన ప్రమాణాలను పెంపొందించుకుచేందుకు కృషి చేయాలని, తమ పరిసరాలను శుభ్రంగా పుంచుకోవాలని,కుటుంబ నియంత్రణ కృషిలో మహిళలు పాల్గొనాలని శ్రీమతి రాజేశ్వరమ్మ తమ ఉపన్యాసంలో విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నిక

రాజమండ్రి, జనవరి 1: రాజమండ్రి కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సును ఇటీవల ఎన్నికైన పాలకమండలి సభ్యులు(డైరెక్టర్లు) గత మంగళవారం జిల్లాకలెక్టరు శ్రీ అనదుల్లా సయ్యద్ (పాలకమండలి అధికార సభ్యులు) అధ్యక్షతన సమావేశమై, అధ్యక్షునిగా శ్రీ వాడ్రేవు బాపిరాజును, ఉపాధ్యక్షునిగా శ్రీ పెన్నాడ వెంకటాద్రిని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి 15 మంద డైరెక్టర్లలోను 13 మంది హాజరయ్యారు. స్టోర్స్‌పర్యవేక్షణ, పర్యవేక్షణలకు వేర్వేరు విభాగాలకు డైరెక్టర్ల నుండి 6 ఉపసంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. (స్వ. వి.)

నాగుల్లంక కాలవలోకి బస్సు బోల్తా

ఇద్దరికి గాయాలు

అంబాజీపేట, డిశంబరు 27: నిన్న ఉదయం బొబ్బర్లంకనుంచి నభివేటిపల్లికి వెడుతున్న ప్రయాణికుల బస్సు ఇక్కడకు అరు మైళ్లు దూరాన్నగల నాగుల్లంకవద్ద రమారమి 30 అడుగులు లోతుగల వడపల కాలవలో పడిపోయింది. ఆ సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులున్నారు. డ్రైవరు, కండక్టరు ధైర్యంతో బస్సులోని ప్రయాణికులను గట్టుపైకి తీర్చారు. ఇద్దరికి స్వల్పగాయాలు తగిలాయి. సబ్ కలక్టర్ శ్రీ వెన్నాకోట వెంకటేశ్వరరావు ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లారు. గాయపడినవారిని పరామర్శించి వారికి జరుగుతున్న వైద్యసహాయంపట్ల సంతృప్తి వెల్లడించారు, రోడ్డు ఇరుకుగా ఉన్నందువల్ల బస్సు కాలవలోకి దొర్లిందని కాలవ గట్టు వక్కరోడ్డు వెడల్పు చేయాలని సబ్‌కలక్టర్ అన్నారు. (స్వ. ని.)

గగనపహాడ్ గ్రామంలో కొట్లాట: తీర్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4: గగనపహాడ్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు, ఆయన నమరులు 12 మంది కొట్లాట జరిపి ఇతరులను గాయపరచిన నేరంపై దోషులుగా నిర్ణయించి సత్ప్రవర్తనకు మూచీకత్తు ఇవ్వవలసిందిగా ఆదేశిస్తూ హైదరాబాద్ (పశ్చిమ) మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ మహబూబ్ ఇల్లాబిఖాన్ గత నెల 31 వ తేదీన తీర్పుచెప్పారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మీర్జా అబ్దుల్ బేగ్, ప్రాసిక్యూషన్ వక్కాన శ్రీయుతులు జమాలుద్దీన్ తాహెర్, షంసుద్దీన్ అజమి నిందితులపక్షాన కేసులో వాదించారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, జనవరి 4: మచిరీపట్నంలోని ఆంధ్రా స్టైటఫిక్ కంపెనీ యజమానులకు పనివారికి మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని హైదరాబాద్ పారిశ్రామిక ట్రిబ్యునల్‌లో పరిష్కారానికై నివేదించడం జరిగింది. ఆ సందర్భంలో పనివారి పదవీవిరమణ వయసు పరిమితి విషయమై వివాదం ఏర్పడింది.

ఏలేశ్వరంలో ప్రాథమిక పాఠశాలకు గృహదానం

హైదరాబాద్, జనవరి 4: తూర్పు గోదావరిజిల్లా శంఖవరణ పంచాయతీసమితి ప్రాథమికపాఠశాలను నెలకొల్పే నిమిత్తము ఏలేశ్వరంలో 10 వేల రూపాయల ఖరీదుచేసే గృహాన్ని శ్రీ లలమంద వీరరాఘవస్వామి పిఠాపురంగా ఇచ్చారు.

వేరుశెనగనూనె ధరలు: అస్థిరమైన పోకడలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మద్రాసు, జనవరి 4: వేరుసెనగ సరఫరా రోజుకు సుమారు 900 నుండి 1200 బస్తాలదాకా స్థిరంగా అందుబాటులోకివచ్చిన తిరువణ్ణామలై, మదనపల్లి దక్షిణార్కాట్, ఉత్తరఆర్కాట్‌జిల్లాలలో ఇతర కేంద్రాలలో గతవారంలో క్రమంగా తగ్గుముఖం పట్టింది.

గత సంవత్సరాలలోవలెనే ఈయేడు కూడా మరో రెండు వారాలలో అంటే సంక్రాంతి అనంతరం మార్కెట్లలోకి వేరుసెనగ చలికాలపుంట సంఘర పరిస్థితి పూర్తిగా క్షీణించే అవకాశం ఉన్నందువల్ల వచ్చే వేసవి పంట ఏప్రిల్‌నెలలో అందుబాటులోకి వచ్చేవరకు నడుమ ఫిబ్రవరి, మార్చి రెండువెలల పాటు కొరతపరిస్థితి ఎదుర్కొనవలసి ఉంటుంది. గత వారంలో వేరుసెనగకిట్టు ధరలు 100-103 నుధ్య స్వల్పతేడాలు హెచ్చడం, తగ్గడం జరిగి చివరకు వారాంతధర 102 రూపాయల స్థాయిలో నిలిచింది.

సంవత్సరాంతం సందర్భంగా ఖాళాలను ముగించవలసిఉండడంవల్ల, వారంలో వేరుసెనగలు, వేరుసెనగనూనె మార్కెట్లలో వ్యాపారం మందగొడిగానే సాగింది.

నూనె మార్కెట్ పోడలలో ఒడుదుడుకులు వ్యక్తమైనాయి. వారారంభంలో ధరు. 250 లో మొదలై, మంగళవారం సాయంత్రానికి 252-253 దాకా పెరిగింది. కలకత్తాసరుకులు, ఎగుమతి స్థానిక ఉత్పత్తిదారులు,వ్యాపారస్థులు కొనుగోలుకై ముందుకు రావడం ధరపెరుగుదలకు కారణం. జనవరి మొదటివారంలోనే సరుకు సరఫరా పరుగుపై బుధవారంనాటికి ధర 254 కు, గురువారం నాటికి 255-256 వరకు పెరిగింది. కాని అమ్మేవారు, కొనేవారు ఉభయులూ అనాసక్తి వైఖరిని ప్రదర్శించిన కారణంగా వారాంతానికి ధర 250 రూపాయలకు తగ్గింది.

చర్మాలు, తోళ్లమార్కెట్

క్రిస్మస్, సంవత్సరాది పండుగల కారణంగా విదేశీ మార్కెట్లు మూసివేసిన కారణంగా స్థానిక మార్కెట్లలోకూడా గత వారంలో వ్యాపారం దాదాపుగా స్తంభించింది. ఈ వారంలో వ్యాపారం తిరిగి సాగిపిమ్మట మార్కెట్ పోకడలు స్పష్టపడగలవు.

చర్మాలను పదునుచేసే ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె, యజమానులకు, పనివారికి అంగీకారం కుదిరిన కారణంగా గత వారంలో ఉపసంహరించడం జరిగింది.

అతివాద కమ్యూనిస్టుల అరెస్టులపట్ల నిరసనగా సభ

హైదరాబాద్, జనవరి 4: అతివాద కమ్యూనిస్టుల అరెస్టులపట్ల నిరసన తెలిపే నిమిత్తం మితవాద కమ్యూనిస్టు స్వతంత్రకళాకారులు రేపటిరోజున ప్రభావతి కోటిలో బహిరంగ సభను ఏర్పాటుచేస్తున్నారు.

సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశం

4 వ సంపుటి ఆవిష్కరణ

హైదరాబాదు, జనవరి 1: సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశము నాల్గవ సంపుటిని ప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఆవిష్కరించారు. ఆ సందర్భపు సభకు ఆర్థికమంత్రి మర్రి చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

విజ్ఞాన కోశ నిర్మాత కార్యదర్శి ఖండవల్లి లక్ష్మీనరంజనం నివేదిక సమర్పిస్తూ, ఎనిమిది సంపుటాలలో ఈ కోశమును పూర్తిచేయదలిచినట్లు వెల్లడించారు. మొదట మూడు సంపుటాలకూ ప్రభుత్వం ఒక అక్షరూపాయలు మంజూరుచేసి, అందులో సగం మొత్తాన్ని సమితి వేరే పనులు చేయాలని షరతు పెట్టింది. ఇనీదలు అట్టి షరతులేవీ లేకుండా సంపుటానికి పాతికవేలు చొప్పున ఇవ్వటానికి ఒప్పుకున్నది. ఆరు సంపుటాల ఎరకూ, ఒక్కొక్కదానికి అయిదువేలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం కూడా తెలియచేసింది. అని శ్రీ లక్ష్మీనరంజనం తెలిపారు.

శ్రీ గోపాలరెడ్డి ఇట్లా అన్నారు: తెనుగు భాషా సమితివారు విషయాల వారీగా నిఘంటుకోశాన్ని తయారు చేస్తున్నారు. ఈ సమితివారు అకారాది పరుసలో తయారు చేస్తున్నారు. ఉభయసంస్థల పని సగంవరకూ అయింది. చక్కని ముద్రణతో ఈ ఉద్యమాన్ని త్వరలో పూర్తిచేయటం అవసరం.

ఈ కొత్త సంపుటిలోని శాస్త్రవిశేషాలను డాక్టర్ రావాడ సత్యనారాయణ, సాహిత్య విశేషాలను డాక్టర్ అడపా రామకృష్ణారావు వివరించారు.

ప్రభుత్వం ఇచ్చిన డబ్బు సద్వినియోగం అయిందన్న తృప్తి అందరికీ కలగాలని, వచ్చే సంపుటాలు సుందరతరముగా ప్రచురించాలని శ్రీ చెన్నారెడ్డి హితవు చెప్పారు. డాక్టర్ బి. రామరాజు అభినందనాలు తెలిపారు.

విజ్ఞానగ్రంథాల ఆవశ్యకత

పూర్వ, ఆధునిక విజ్ఞానాలను ప్రజలకు తెలియజేసే పుస్తకాలు పుష్కలంగా ప్రచురించాలని కేంద్ర కార్మికమంత్రి దామోదరం సంజీవయ్య మొన్న ఒక కృతిస్వీకరణోత్సవ సభలో అన్నారు. ఆ సభకు ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి దేవులపల్లి రామానుజరావు అధ్యక్షతవహించారు.

సుశ్రేణివికేతన్ ఆధ్వర్యాన జరిగిన ఆ సభలో 'నాడిచలన రహస్యము' అనే యోగశాస్త్ర గ్రంథాన్ని ప్రొఫెసర్ టి. అంజన్ శ్రీ సంజీవయ్యకు కృతి ఇచ్చారు. శ్రీ బోయి భీమన్న స్వాగతం చెప్పారు. శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, నిడుదవోలు వెంకటరావూ కృత్తికర్త, కృతిభర్తల గురించి, కృతివిశేషాలను గురించి ప్రసంగించారు.

కడపలో ఒకేచోట కోర్టుల భవనాలు

స్థల పరిశీలన

కడప, డిశంబరు 25: కడపలోవున్న కోర్టులన్నిటికి భవనాలను ఒకేచోట నిర్మించే దృష్ట్యా, న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల యిక్కడికి వచ్చిన సందర్భంగా, కడపలోను, చుట్టుప్రక్కలగల స్థలాలను సందర్శించారు.

కడప పోను సూపరింటెండెంటు నివాస భవనానికి కొంచెము ఎదురుగావున్న స్థలము యిందుకు ఎంచుకోబడవచ్చునని తెలుస్తున్నది.

తెలుపు డెట్ శుభముగా పుతుకులూ తెల్లగాచేయును



తెల్లటి డెట్ మాత్రమే మీ బట్టలను ఎంతో మెరిసే తెల్లగాను, మచ్చలు లేకుండాను శుభ్రముగా పుతుకును.

అదునిక డెట్ మాత్రమే...సునాయాసముగా, మీ బట్టల మన్నిక పోగొట్టకుండా అల్లాగ చేయును. తెల్లటి బట్టలు, నూలువి, నైలాన్‌లు. చేనేతవి, రయాన్‌లు...అదునిక తెల్లటి డెట్ వాటిని సునాయాసముగా, సురక్షితముగా, మచ్చలు లేకుండా పుతుకును

ఒక అరదిర్చీడు నీళ్లకు రెండు లేక మూడు టేబుల్ స్పూన్‌ల డెట్ మాత్రమే చాలును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shilpi SOM 19 Ta



MOULIS

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42703.